B 2-04

స్రవంతి



హైదరాబాదు హిందీ ప్రచార సంఘము

827 [illegible], హైదరాబాదు

[illegible]

[illegible] :

[illegible] ([illegible])	25-0-0
.. ([illegible])	25-0-0

[illegible] :

[illegible]	1-8-0
[illegible]	1-8-0

[illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible] ([illegible])	[illegible]

[illegible]

[illegible] ([illegible])	[illegible]
[illegible] ([illegible])	[illegible]
[illegible] ..	[illegible]
[illegible] ([illegible])	[illegible]
[illegible]	[illegible]

[illegible]

[illegible] ([illegible])	2-8-0

[illegible]

[illegible]	[illegible]	1- 8-0

[illegible]

[illegible]		1- 4-0
[illegible]	[illegible]	2- 8-0
[illegible]	..	1- 4-0

ఫోన్ : 4406 టెలిగ్రామ్ : హిందీసంఘ

సంచిక 6 సంపుటి 3

ప్రవంతి

సాహిత్య మాసపత్రిక

సెప్టెంబరు 1956

సంపాదకులు

వేమూరి ఆంజనేయశర్మ

సి. నారాయణరెడ్డి

హైద్రాబాదు హిందీ ప్రచార సంఘము

327, రెసిడెన్సీ రోడ్డు — హైద్రాబాదు.

సంవత్సర చందా రు. 3-0-0

విడిప్రతి రు. 0-4-0

Recommended for use in all the public libraries and school libraries by the Director of Public Libraries, Andhra State, Madras, vide Proceedings Dis. No. 30/55 dated 6th January 1955.

ఈ సంచికలో

సంపాదకీయం :

నాట్య కళా సంగమ్

ఈ మధ్యనే హైదరాబాదు హిందీ ప్రచార సంఘం యాజమాన్యమున నాట్యకళా సంగమ్ అనే సంస్థ ప్రారంభింపబడినది. హైదరాబాదు పట్టణం వివిధ భాషలు మాట్లాడేవారికి కేంద్రమనే సంగతి సర్వవిదితమే. హైదరాబాదులో తెలుగు, మరాఠీ, కన్నడము, హిందీ, ఉర్దూ భాషలు మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. బెంగాలీ, పంజాబీ, తమిళము, మళయాళము, గుజరాతీ మాట్లాడేవారి జనసంఖ్య గూడా తక్కువ లేదు. ఇంగ్లీషు, సంస్కృతభాషలు తెలిసినవారు ఉండనే ఉన్నారు. కనుక నాట్య కళా సంగమ్ యాజమాన్యమున పన్నెండు భాషలలో ఒకే రంగస్థలం మీద నాటక ప్రదర్శనాలు జరిపించవలెననేది ఈ సంస్థ ఆశయం.

హిందీ ప్రచారోద్యమం కేవలం భాషా ప్రచారానికి సంబంధించినది మాత్రమే కాదు. భారతీయ భాషల అభ్యున్నతికి పాటుపడే ఉద్యమం అది. అంతేగాక భారతీయ కళల సర్వతోముఖ వికాసానికి గూడా హిందీ ప్రచార సంస్థలు కృషిచేసి భారతదేశంలో ఐక్యతా నిర్మాణానికి తోడుపడవలసి యున్నది.

భాషా భేదాలు కారణ గా ప్రస్తుతం మన దేశంలో పరస్పర వైమనస్యం విపరీతంగా పెరిగిపోతున్నది. రాజకీయ కక్షలవారు ఆ వైమనస్యాన్ని రెచ్చగొట్టి తాము బలపడ వలెనని ప్రయత్నం చేస్తున్నారే గాని దేశైక్యతకు అనువగు ఉపాయాలను అన్వేషిస్తున్నట్లు కనపడడం లేదు. కొంతమందివ్యక్తులు కులం పేరనో, మతం పేరనో, రాజకీయ కక్ష పేరనో తమతమ నాయకత్వం కొరకు అమాయకులగు ప్రజలను తప్పు దోవల త్రొక్కించడం చూస్తున్నాము. భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణం జరుగుతున్న ఈ రోజులలో ఈ విష బీజాలు మరీ ఎక్కువగా వ్యాప్తమవుతున్నవి. ఈ వైమనస్యాలు నమసిపోవలెనంటే, ఈ విష బీజాలు తొలగిపోవలెనంటే సాహిత్ రంగంలోనూ, కళా రంగంలోనూ పనిచేసే వ్యక్తులు, సంస్థలు ముందుకు వచ్చి ఎక్కువ కృషి చేయవలసి యున్నది. రాజకీయ వాదులు పెంచుతున్న విభేదాలను దూరం చేయవలసిన బాధ్యత కళాకారుల మీద, పూర్తిగా ఉన్నది. ఒక భాషవారిని ఇంకొక భాషవారు ఏవగింపుతో—సందేహంతో చూస్తున్న సమయంలో ఈ నాట్యకళా సంగమ్ అన్ని భాషల వారినీ

ఒకే రంగంమీదకు తీసుకొని రావడానికి ప్రయత్నించ గలదు. "భారత దేశంలోని భాషలన్నీ సమానమైనవే. ఒక భాషకంటె ఇంకొక భాష ఏ విధంగానూ ఎక్కువకాదు. ఒక భాషను ద్వేషించేవారు ఇంకొక భాషను ప్రేమించలేరు" అనే సత్యాన్ని దేశమంతటా విరివిగా ప్రచారం చేయ వలసి ఉన్నది. హిందీ ప్రచారోద్యమాన్ని ఆ ఉద్దేశ్యంతోనే మహాత్మాజీ ప్రారంభించినారు. భారత దేశీయులలో ఐక్యతను అన్ని రంగాలలో తీసు కొని రావడమే ఆ ఉద్యమం మూల తత్వం. హిందీ ప్రచార సంఘం వారు ఇదివరలో హైదరాబాదునగరంలో వివిధ భాషలలో ఏకాంకికల ఉత్సవాన్నీ, జానపద గీతోత్సవాన్నీ నడిపించి యున్నారు. ఈ జూలైలో జరిగిన హిందీ ప్రచార సమ్మేళన సందర్భంలో ఆరు భాషలలో నాటికా ప్రదర్శనములను జరిపించి యున్నారు. సంస్కృత, ఉర్దూ నాటికలను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాదుగారు చూచి సంతోషించి యున్నారు. ఆ అనుభవాన్ని పురస్క రించుకొని హైదరాబాదు హిందీప్రచార సంఘం వారు ఈ సంస్థను ప్రారం భించుటకు సాహసించినారు. అక్టోబరు నెలనుండి ఈ సంస్థ కార్యకలాప ములు ప్రారంభం కాగలవు. హైదరాబాదు పౌరులు ఈ సంస్థకు అన్ని విధముల సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

స్రవంతి - సూచనలు

1. స్రవంతి ప్రతినెల 1 వ తేదీన చందాదార్లకు పంపబడును.
2. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపునపుడు ప్రతి చందాదారూ తనకు నిర్ణయింపబడిన సంఖ్యనుగూడా తెలియ జేయవలెను.
3. కనీసం మూడునెలలైనా పరుసగాలేనిది చిరునామా మార్పు అంగీక రించబడదు. చిరునామా మార్పును కోరువారు తగినంత ముందుగా కార్యాలయమునకు తెలియజేయవలెను.
4. **సమీక్షకు పుస్తకములను పంపువారు రెండు ప్రతులను తప్పక పంపవలెను. పుస్తకములను పంపినవారు వెంటనే సమీక్షను ప్రచు రించమని ఉత్తరములువ్రాసి ప్రయోజనం లేదు. వీలువెంబడి అన్ని పుస్తకములూ సమీక్షింపబడగలవు.**

కవిత :

ఊరుభంగము

— 'సురభి'

పటుతర మారుతోచ్చలిత భగ్నమహీరుహమో సముజ్జ్వల
న్నిటలమహోగ్ర మంత్రధరణీ విలుఠద్భుజగాధిరాజమో
చటులజయేందిరా చరణ సారస మూర్ఛ్య సరక్తకందొ సం
కటపడుచు౯ శిశువ్రతముగా౯ బొరలాడెను సీలదెవ్వడో !

ప్రణతధరాధినాయక విధాసుర రత్నకిరీట కాంతి నే
చనమణిదీపికాయిత లసచ్చరణుండగు రాజరాజు నే
తునిసిన పెందొడల్ కదలి, తూలుచు, సోలి శమంత పంచకం
బున నెరయాడుటల్ ! ఇదియ హో ! విధి వంచన యెంతవారికి౯ !

బ్రతికిన నాళ్లనాళ్ళు తన పక్కన పల్కక రాజ్యశ్రీవి కా
స్పదమయి, మానదేవతకు పాయనిసొమ్మయి, నాటివారి ప
ప్తృదలకు దీప్తులై, తనయశంసలకు స్మృతులై, మహాసిప్తై
యెదిరి ఎవర్గదర్పెడి మహీభుజ మాన్యసకా నిరాకృతుల్ !

లలితేందూపలకుట్టిమ ప్రచురశీలా హర్మ్య మధ్యాంత సే
కలసంవీజిత చామరానిల విలాస భ్రాజియౌ గౌరవో
జ్జ్వలుడు : ఇట్లాజి౯ బెనంగి, నేల౯బడి, చూప౯బేది, పరాకిష్టై
దలిఘుక్క్యంక మహోగ్రపక్షవిపల ద్వాయువ్యధ౯ పొంచుటల్ !

సొగసుగ నీలికంబళము చుట్టిన దేవగణప్రచారము౯
తెగడుచు నీ గురుండు చనుదెంచి, పవిత్రవిభిన్నమౌ నగం
బుగ వినుజూచి, రేగి, హలమున్గొని, "మారుతి తోడుగా౯ బొన
ర్తుగదె సుయోధనా !" యన "గురూ ! వగ ఏలనయా ! శ్రితాలయా !"

ఈ యనిలార్భకుండవె యసీ! నను మార్కొనెనంచు లోకమే
వోయనుకోఁదొడంగె: వినుతు న్నిజము. ఆ జగదేక రక్షణ
శ్రీయుతుచే తొడఙ్గురుతు క్రీడికి చెప్పదయేని రూపఱన్
జేయనె మద్భుజాభ్రమణశీలి గదాహతి ధర్మనేనియున్?

వర మాహేంద్రమణీ రుచివ్యతికర ప్రావార పర్యంత సం
చర దుద్రిక్త ముఖానుభావము లుదంచత్పద్మరాగంబులై
మురువుల్ సూప గురుండు "కౌంతి సుతులన్ ముమ్మారు నాగేటి చా
ల్వేరియన్ దున్నెద, నెత్రుచేప్లరల గల్పింతున్ మనోభీష్టమున్."

అని విను పొచ్చరించిన మహామహిము న్నతిసేసి "శష్యనం
దన! నెరవేరె నీమ ప్రతినల్! ధరారే! విధివిక్లవంబు కా
రణముగ త్రుంగె ద్రో కుసుసరఃస్తతస్త్రము! నాకధాతుడీ
అనుగుని త్రాలిపోయెనుగదమ్మ! రణంబది ఏమి మేలగున్?"

పాయని పూర్వజన్మ పరిపాక ఫలంబు, మహర్షి మౌని మై
త్రేయుని శాపమున్, త్రిజగతీపతి క్రీడలు గాదె, అరుగ
ప్రాయముగా తొడల్చిదిమి పాతెనుగాక మరుత్సుతుండు నీ
వ్యాయతపీన బాహు మదమత్తగద— గనునే పినాకియేన్?

మానధనీ! జగమ్మదొక మాదిరి పోకడ, ఆత్మప్రత్యయు
శ్రీనిలయుల్, పరాక్రమనృసింహులు, ధీక్షణి దైవదుర్జయుల్
దాని పరిత్యజింతురు: యథార్థము దానదిమూతలేదు, ఏ
వానికి తోచుపద్ధతిని వాడు పరాత్మ విమర్శ చేసెదిన్.

—పత్కృత "ఊరుభంగము" నుండి.

ప్రణయ కావ్యరథ్యా - 2.

నాయని

'సంపత్కుమార'

భావకవితాయుగాన్ని 'ప్రణయ కవితా యుగం' అనటం సమంజసంగా ఉంటుంది. తద్యుగంలో విస్తారంగా వెల్లివిరిసిన ప్రణయకవిత త్రిగుణాలమాదిరిగా త్రిధా విభక్తమైవుంది. తథా విభక్త ప్రణయంలో సాత్విక ప్రణయం నాయని సుబ్బారావుది. ఆయన ప్రత్యేకత దీనిమీదనే ఎక్కువ ఆధారపడి ఉంటుంది.

ఏకానుభవంమీదుగా నైకానుభవాలను స్పృశించటం కాకుండా నైకానుభవాలకు ఏకత్వాన్ని కల్పించి వివిధఘట్టాలకు వంచిపెట్టి ప్రణయయాత్ర సాగించారాయన. అనుభవాలను అనుభవాలుగా గుదిగుచ్చి చెప్పటంలో యదార్థస్ఫూర్తి కనిపించాలో ఆ లక్ష్యం స్పష్టం కాపోవటం ఈయనలో చాలాచోట్ల చూస్తాం. దానికికారణం ఆయన చెప్పదలచిన విశిష్టత అని మనం ఒప్పుకోవలసి వస్తుంది. వీరి ప్రతిఖండికను ఈవిషయానికి మనం ఉదాహరణంగా సంగ్రహించవచ్చు. 'కత్తిపడవ' అనే ఖండిక ఎంతభావపూర్ణ విచిత్రమయినది

చిన్నపిల్లలు వానలువచ్చేసమయంలో వాకాలువల్లో కత్తిపడవలు కాగితంతో తయారించి వేసి ఆడుకోవటాన్ని సర్వులూ గమనించేదే. తత్క్రియాలంబనంగా తాను పొందిన ప్రణయానుభూతిని ఈయన స్పష్టీకరిస్తారు. చిన్నప్పుడు ప్రేయసి కత్తిపడవ తయారించి తనను నవ్వుమోవుల చూస్తూ నీటిలో విడిచింది. ఆపడవ (స్వరూపం) తన ఎదలో—పూవు ఎదలో — ప్రతిష్ఠించుకొన్నారు. కాని ఈనాడు — "కాగితమ్మది ఇనుమువకన్న యినుము — ఆ చిరుతకత్తి పదునున కంటె లేదు—ఆపటప్రేమ ప్రవంతి అవ్యాహత ముగ — కదులుచుండుటజేసి నాబ్రదుకు విలువ... పడవ కదిపితివి బొమ్మ, లకలు కత్తు లవడ. దిగబడునయన్న నీటిలో దిగుబడు నాకు" ప్రియానుభూతి ఎంత మధురంగా చెప్పబడిందో—త్రివిధంగా ప్రణయాలంబన మయిందో— మనం ఇక్కడ గమనించవచ్చు. అనుభవానికి కల్పనాస్థాయి తోడుగడటం ఇక్కడ గమ్యమవుతున్నది 'లకలుకత్తు'లన్న పదంలో ద్విగుణమాసాన్ని విపరీతం చేసి ప్రయోగం చేయటంలో — సంస్కృత పద్దతి రెండు పదాలకు సమాన వచనకల్పనతో — ఆత్రుత చేసే ఐక్యంయొక్క తీవ్రత గోచరించటం జరుగుతున్నది.

ఉండవలసిన ప్రతిభావ్యుత్పత్తుల్లో కవికి ప్రతిభలేకపోతే నెగ్గలేనిది నిర్వివాదమయిన సంగతి. ఇతరశక్తులులేని లోపాన్ని కవిలో కొంతమేరకు దాకా కప్పివేయగల శక్తి ఒక్క ప్రతిభలోనే ఉన్నట్టుగా సర్వులూ అంగీకరించటం నిశ్చయమైంది. అయితే ప్రణయ కవితాయుగంలో ప్రతిభ ఎక్కువగా ఉన్నవాళ్లే ఎక్కువగా దృశ్యమానులవుతారు. నాయని ప్రతిభ విశిష్టస్థాయిలో ఉండుటవల్ల—ఇతర దోషాలను అది బాగా ఆచ్ఛాదనం చేసిందని మనం పఠనాంతంలో గమనించగలం. ఒక అనుభూతిని పునః పునః ధ్యానంచేసి దాన్ని కవితామయం చేయటంలో ఈయన ప్రతిభ

పరిణతమయిందిగా విభాసిస్తుంది. దానివల్లనే ఉక్తివైచిత్ర్యాది— శబ్దప్రయోగాదిశిష్టగుణాలు ఈయన కవితలో సంక్రమించటం జరిగింది. ఈయనయొక్క శబ్దప్రయోగ — శబ్దయోజనాదులు ఒక ముఖ్యదృష్టాగమ్యమాన మవుతాయి. పదాన్ని తూచి తూచి ప్రయుక్తం చేయటానికే ఎక్కువ యత్నిస్తారు. దీనికి 'లకలు కత్తులు' ఒకచిన్న ఉదాహరణ. అల్పాక్షరాల్లో అనల్పార్థయోజనం ఈయనలో ప్రతీకమైన గుణం. "అమృతవాహినులందు విశ్వములు చేరి—నీవు కన్నులలో నవ్వినావు దేవి!" ఇక్కడ 'దేవి' అనే ద్వ్యక్షరపదం ఆత్మహూన్యకించిల్లుప్త స్విపాది భావాన్ని సమర్థిస్తూ క్రొత్తభావాన్ని కల్పిస్తూ ఉంది.

కవిత్వానికి సిద్ధాంతాలు ప్రధానాలు కావు. నేర్పు ప్రధానం అని పేర్త అన్నారు. కావ్యప్రతీకను కల్పించటంలోనే నాయని నేర్పు దృష్ట మవుతుంది. పౌరాణికగాథ మాదిరిగా కల్పించే ఈ కావ్యప్రతీక 'సౌభద్రుని ప్రణయయాత్ర' వస్తువు. లేకపోతే—శశిరేఖ బలరాముని కూతురని- ఆదిలో అభిమన్యునికి అంకితం చేస్తామని, పాండవు లరణ్యానపట్టి తరువాత మరొకరికి కివ్వ మనుకొన్నారని-కాని కృష్ణుని, ఘటోత్కచుని యత్నాలవల్ల అభిమన్యునికే వత్సల ఊడడించి కల్పింపబడిన పౌరాణిక గాథ పీఠినాటకప్రేక్షకులకూ-సర్వులకూ పరంపరాగతంగా బద్ధమయ్యే ఉన్నది. ఇందెక్కువగా తెలుగుదేశంలో ప్రచారితమై ఉన్నది. ఈగాథగా పాఠకులను భ్రాంతికలించి నాయని తన వేదనను- ప్రణయాన్ని-ప్రసంఛించారు. కావ్యప్రతీకలో 'అభిమన్యు' శబ్ద సంగ్రహణము చేయకుండా 'సౌభద్ర'లోనే ఊహాలావాన్ని నాయని ప్రస్తుతించారు. వీనికి వస్తుంతకూ (నాయికకూ) సౌభద్రునికి (నాయకునికి) కల సంబంధం మాతృనిష్ఠమయి ప్రవృత్తమయింది. (సుభద్రార్జునుల ప్రణయముకూడా ఇక్కడ గమ్యం) ఆ తల్లిని-తల్లిద్వారా నాయికా నాయకుల సంబంధాన్ని దృశ్యమానం చేయటానికి అపత్యార్థక ప్రత్యయయుత 'సుభద్ర' శబ్దం ప్రయుక్తమయింది. అదీగాక నాయని సు-కుమారకవి. 'అభిమన్యు' పదార్థం 'సౌభద్ర' పదార్థం మాదిరిగా సుకుమార మయింది కాదనేది ఋతం.

వ్యాసావళిలో సంగృహీతమయిన 'సాత్విక ప్రణయం'అనే భావాన్ని 'యాత్ర' అనే పదం ద్వారా సూచించారు నాయని. మనం సామాన్యంగా 'జీవయాత్ర' అంటాం. ఇక్కడ 'జీవయాత్ర' జీవితానికంతా ప్రతీక. అవిధంగానే 'ప్రణయయాత్ర' కూడ. మరొకటి. పవిత్రస్థలానికి వెళ్ళటాన్ని 'యాత్ర' అంటారనే విషయం గమనిస్తే 'ప్రణయయాత్ర'లో ఉండే పవిత్ర్యాన్ని-సాత్వికభావాన్ని—మనం సంగ్రహించగలం. కావ్యంలో ('వత్సల వంశ'అనే పంక్తిమాత్రం తప్ప) అంతా నాయకుని యొక్క ప్రణయఘోష మాత్రమే అని సూచించటానికిగాను కావ్యప్రతీకను సమసింప జేయకపోవటం జరిగింది. 'సౌభద్రుని ప్రణయయాత్ర' అని. (అయితే సమసింప జేసినా ఈ అర్థంరావచ్చు. కాని - ఈ విఘటనం వియోగాన్ని కూడా సూచిస్తుంది. ఆ విధంగానే చివరి 'ఫలశ్రుతి' అనే సమాస ఘటనం సంయోగాన్ని సూచిస్తుంది.)

తద్యుగంలో వకారాది గృహ ప్రతీకంతో ఖ్యాతాత్ములయిన 'నాయని', 'నండూరి' కవిద్వయం ఒక శిష్టపథప్రవృత్తు లయినారు. వీరిలోని భావమాన సమానత- అన్యాశ్రయ కవితనురాస్తూ-రాయలేదనే భ్రమను కలిగించ ప్రయత్నించటం, నాయని నాయకుకు

సౌభద్రుడు - నండూరి నాయకుడు నాయుడు బావ. కావ్యప్రతీకతో నండూరి నాయికను వ్యక్తంచేస్తే ('ఎంకి పాటలు' అని. దీనివల్ల తద్యుగద్రష్టా నాయకుడు కవి అని అనుకోవడానికయినా వీలుండింది. 'ఎంకిని గూర్చిన పాటలు' కాదా- 'ఎంకి పాడినపాటలు' అని కావ్యప్రతీక స్ఫురించటం కాగానే అనుకోవటానికి వీలుంది. కాని) నాయని గడుసుగా నాయకి నామాన్నే వ్యక్తీకరించాడు. అయితే కావ్యపఠనాంతంలో నాయకుడు నాయని అనే మనం గుర్తించగలం. ఎందుకంటే (కావ్యంలో ఎక్కడా 'సౌభద్రి' పదం లేక తద్వాచకమైన అన్యనామం ఏదీ ఉపయుక్తంకాలేదు) 'స్వప్న ప్రణయము' అనే ఖండికలో—

"పూర్వప్రాయంపు జిగురాకు దోసిళ్ల కొంద
దాచుకొనుచుండి రానంద మాన్యజాబ
ములకు తీయని తేనెమై పొలుపుమీర
చేరియుంటెను నాముష్టి చెల్లెలందు."

అంటాడు. నిజానికి సౌభద్రునికి 'సమానా' చెల్లెలు లేదు. ఉన్నట్టు చెప్పబడటంలో నాయకుడు సౌభద్రు విషయంలో కొంత విచికిత్స కలిగించమానదు. అయితే 'సమానా' లేని చెల్లెలిగా మహా ప్రియదాంపత్యాన్ని భావించటం సహృదయులకూ సమ్మతమైన విషయమే. తద్విధానుబంధమాత్రమే ఈ 'ముష్టి చెల్లెలు' అనుకోవలని వస్తుంది. పై పద్యంలో ఒక రూపక మున్నది. 'అన్యజలజములు' అని. ఈలాంటి రూపకం సామాన్యంగా పద్యంలచే సమీకరింపబడుతుంది. కాని దాన్ని సమర్థిస్తూ 'ఆనందం' 'తేనె'గా రూపించటం మాత్రం కష్టం.

నాయని ఎక్కువగా ఉపమారూపకాలనే వాడినాడు. శ్లేష మాత్రం అక్కడక్కడ—ఒండు, రెండుస్థలాల్లో-ఉన్నట్టుగా భావిస్తుంది కూడా. 'నిద్రాభంగము' అనే ఖండికలో—

"సుందరీ! తావకీన ముఖేందుబింబ
మస్మదీయ మనోగగనాంగణమున
వలపు సుధలోని తేటలు చిలికి చిలికి
పెట్టు చిరునవ్వు వెన్నెల పేరి ముగ్గు"

అంటాడు. సుధ అంటే సున్నం, అమృతం అని రెం డర్థాలుగదా. ముగ్గుపెట్టడం అనేది ఉండికాబట్టి పైవిధంగా శ్లేషయొక్క అస్తిత్వం ఆవిర్భావమవుతుంది. ఆడపిల్లలకు చిక్కని విశాలమైన - వాకిలి కనిపిస్తే అందమయిన ముగ్గుపెట్టా లని కలిగే కోరికయొక్క సహజత్వం ఆధారంగా- ఆ జాడవిధంగా—ఈ పద్యం రూపకాలంబనంతో ఇంత అందంగా తయారింపబడింది. అంగణంలో ముగ్గు లేనిదే తరీయుడు ఏకాకి అని స్పష్టమవుతుంది. ముగ్గు ఉంటే గృహంలో లక్ష్మి ఉన్నట్లు. మనస్సును గగనంగా రూపించి కాన్పించే ఆలవేదనాకాలిక్యాన్ని స్ఫురింపజేసి మళ్ళీ స్పందువుగా— పూర్వీయ సక్య దాంపత్యనోవిస్ఫూర్తి కలిగిస్తున్నారు నాయని. ఆమె నవ్వులు — అంగణంలో ముగ్గులు. పాకగా ఆమె తన గృహలక్ష్మి అన్నట్లు. తరువాతి పద్యంలోనే

"ప్రణయినీ! స్వప్నవారిధిపైనలేచు
నీవియోగకావీచికాపంక్తిలో
ఎంతో లావలివారినుండి వచ్చివచ్చి
నాహృదయతీరమునయందు నాట్యమాడు"

అంటాడు. స్వప్నసముద్రానికి హృదయం తీరమట! ఎంత గడుసుతనంగా భావానంతత్వం స్ఫూర్తీకరిస్తాడు! ఇదేగడుసుదనంతో 'పలి శ్రుతి' నవమఖండికలో—

"పరమపదనాథుకౌఁగిటను పార్వతియుదోతె
నాకౌఁగిట యోగముద్రనున్నావు నీవు" అని అంటారు. తానీశ్వరుడు—ఆమె పార్వతి. ఎంత పవిత్రము! పరత్వంతో ఎంత అద్వైత భావన! (పూర్వాపరఖండికలలో తన పరమ పదనాథత్వం సమర్థించుకొంటారు) ఆమె తన కౌఁగిటనే యోగముద్రలో ఉన్నదట!

నాయని శృంగారాన్నంతా యోగంలోకి పర్యవసింపజేశారు. యోగం అంటే జీవపరమాత్మల సంయోగం అని గదా. తాను జీవి— ఆమె పరమాత్మ. లేక ఆమె జీవి— తాను పరమాత్మ. ఈ ప్రణయంవల్ల అత్యంతమయిన ప్రతిష్ఠ సంబంధాన్ని— అద్వైతభావాన్ని— సూచ్యం చేస్తున్నారన్నమాట. పతద్వారా శృంగారం ఈయనది. అందు శృంగారరసం అస్పృశ్యంగా ఉండేదికాదు. దీన్ని అమాయకంగా కాని హృదయంగా ప్రతిపాదించటం 'మహా మహాం'తోనే కాలేకపోయింది. ఎందుకంటే పద్యంలా శృంగారరసానుభవాన్ని సంగ్రహించినవారుగానే ఆరాధిస్తారుగాని గొంతులో తప్పు పట్టేలా ఆధారశృంగారాన్ని అనుభవించటంవల్ల పిరాయించి పరవశమైనది ప్రతరమయింది. ఆ శృంగారాన్ని నాయని యోగంలో పర్యవసింపజేయడం కారణంగా హృందాతపం దానికలక్ష్యమయింది. యోగంలో పర్యవసించటం మూలంగా, ఈయన శృంగారానికి తత్త్వం తగ్గి అద్వైతభావన— ఏకాత్మత—లక్ష్యమవటం హేతువుగా ఉన్నతి పోవటం దృశ్యమానమవుతుంది. ఈ యోగభావం '—యాత్ర' యొక్క 'సంక్రుతి'లో విపులంగా దృష్టమవుతుంది. ఈ 'సంక్రుతి' త్రిదళ (మువ్వురు) ఖండికల్లో చెప్పటం మూలంగా వ్యక్త దేవతా భావాన్ని కూడా సూచ్యం చేస్తున్నారన్నమాట.

'సంక్రుతి'లోని చివరిఖండికలో 'దాస' అన్నపదానికి ఈయన ఇచ్చిన నిర్వచనం బహూదాత్తమయింది. 'దాస' యనుమాట
"ప్రేమ ప్రపంచమునకు— నీవు పెట్టినపేరు;
నా దాసమందు— పర్ణముల తోడి ఆకర
ప్రాణమును బయలు వెడలుటలో శ్రమ
పడుదు నేను" అంటారు. ఆమె 'దాస' అన్న పిలుపు కలిగిన ప్రణయప్రపంచాన్నంతా చూపించింది. నిజంగా దాసముద్రకు లోకపోయినా సామాన్యంగా భర్తను దాస అని సంబోధిస్తుండాన్ని పిలవటం గమనిస్తే దీనిలో సొగసు వ్యక్తమవుతుంది.

హిందీ సాహిత్యంలో ఖ్యాతిపొందిన 'నిరాలా' 'तुम और मैं' అనే ఒక ఖండికలో

तुम तुंग हिमालय शृंग और मैं चंचल
गति सुर सरिता.
तुम विमलहृदय उच्छ्वास और मैं कांत
कामिनी कविता''

అంటారు. ఈ ప్రణయానికి దగ్గరదన్న సంబంధాన్ని అతిమధురంగా వ్యక్తం చేయటం సామాన్యం కాదు మరి. కాని 'నీవు-నేను' అనే ఖండికలో నాయని—

"ఓ అనంత కాలమునాటి నీ ప్రణయము
నందె జీవితాంతర్యామి ఏకంబుల
నీవు జీవనజ్యోతివి-నేను జీవి
నీవు లేకున్న నా లేమియే ధ్వనమ్ము"

అంటారు. ప్రణయ పరమయిన ఇది అద్వైత భావ పరమై 'నిరాలా' కవితకన్న భావం ఎక్కువ చూపిస్తున్నది. 'జీవన' పదంయొక్క శ్లేష పూర్వార్థాన్ని సమర్థిస్తూ భావానికి మరీ గాఢార్థ్యాన్ని ప్రసాదించటం జరుగుతున్నది. ఈ పద్యంలో అద్వైతభావానికి (నీవులేకున్న) సమర్థనగా (నా జీవాత్మ-ఆమె పరమాత్మ అని) సంక్రుతిలో నా పరము నీవు-నా పరా

త్వరము నీవు' అంటారు. నాసిహమయితే ఆమె పిరిమ. తా పరమయితే ఆమె పరాత్పరము. ఉత్తమోన్నతభావనా ప్రపంచం ఇది. ఈ హేతువుగానే చతుర్వింశతి ఖండికలో 'మనకు మనలో నిగ్గనుమాటలేదు' అంటారు. తా మిద్దరు మిత్రయోగులు.

నాయని భావం మీదనే ఎక్కువ శిల్పం చేస్తారు. 'పద్మినిపలుకు' అనే ఖండికలో— "శీతవాత్యలి సినుగులు వినియున్న-చెవులు చిల్లులు వోవ గర్జించుచున్న-కాలమేఘమ్ము వంటిదే క్రొయ్యుదుంకు-వలపు బలిమిని తా దాకొ కలికి మించు" అంటారు. ఈ పట్టులో పద్యాంతంలో భావం దాగుండటం కనిపిస్తుంది. మేఘాన్ని గూర్చినది సంకీర్ణమైన సామాసికంగా ఉండటం ఇంకా ఆకర్షణ ఎక్కువ అవుతోందని అనిపిస్తుంది. అయితే దీనిలో సామాన్యంగా మనం ఊహించు కొన్నట్టు (పద్మినీ బెంకి) ఉన్నది. ఆ సమయాల్లో (అంటే ఊహించుకొనే సమయాల్లో) సమాసం రాబోదు. సరిగ్గా ఆ స్థాయిలోనే ఉండి కొంత విస్తరించి పెంచుతుం దీవిన్నం. అయితే పద్యంమీద శిల్పం అసలే వేయుదని కాదు. ఈ మనవి పద్యంలో 'తృతీయః సర్గః.'

ఈమనా స్వరాభివ్యక్తికి గీతపద్యాన్నే బాలవారిగా సంగ్రహించటం జరిగింది. అయితే ఈయనవేదిలో గీతం ఒక ఛందస్సు నాన్ని మాత్రమే స్వీకరించినట్లు కనిపిస్తుంది. (అందుచేతృతీయఃసర్గః అన్నది)అధికంగా ఉండటానికి కారణం ఒకటే ఔచిత్యం కావటానికి వీలుంది. అదేమిటంటే వక్తృత్వంలోని ఏకాగ్రత. సంస్కృతంలో ఒక నియమం ఉంది. ఒకే పదంలోని కొన్ని అక్షరాలు వయిపాదంలో, కొన్ని అక్షరాలు త్రిపాదంలో ఉండగూడదు. (తెలుగులో ఈ నియమం నన్నయనుండీ లంఘితమయింది. అయితే ఆ లంఘనంవల్ల కొన్ని రమ్యమయిన గుణాలను తెలుగువాళ్ళు సంగ్రహించటంకూడా జరిగింది మరి). దీనివల్ల ఒకలాభం దృష్టపరమవుతుంది. అర్థవ్యక్తి ఎక్కువగా జరగటం-సాఫీదనం కలగటం- వీటికి అవకాశాలు ఎక్కువగా సంభవించటం. దాల్లో వరకు నాయని సంస్కృతగతిని సంగ్రహించారు. అక్కడక్కడ తదుల్లంఘనంతో మాధుర్యాన్ని సాధించారు. 'పంక్తులు'లో షడ్వింశతి ఖండికలో—

ఇవియు నిప్పాలం మేఘ కాంత ఏహవ
సి ప్రదానమ్ము విస్తాలప్రేమ మనది.
ఆశ్రయుల ఇప్పుడు ఊమ్మతాంటులేం
ఈ ప్రణయమంచె మూర్తీభవించు చెల్లి"

అన్నారు. అర్ధపాదంలో కొంత, ద్వితీయ పాదంలో కొంతగా 'ఏహావికి' అనే పదం ఉంది. అయితే 'కి' అనే ఏకాక్షరంమాత్రమే ద్వితీయ పాదంలోకి రావటంవల్ల విభావరి యొక్క వైశిష్ట్యం సూచ్యమవుతుంది. 'కి' వెనువెంటనే సంయుక్తాక్షరం ప్రయుక్తం కావటంవల్ల 'కి' మీద నొక్కు ఎక్కువయి పదం అర్థం ఇంకా దాగాభాసిస్తుంది. ద్వితీయ తృతీయ పాదాల్లో ప్రాస పడటంవల్ల పద్యానికి 'ఒకవిధమైన' సొంపు కానిర్ధారించింది. అయితే ఇట్లాంటి స్థలాలు తక్కువే మరి. సాఫీగా నడచిన భాగమే ఎక్కువగా ఉంది.

గీతంలో చిన్న-పెద్ద వాక్యాల చేయువు-విషువులవల్ల భావావేగాన్ని సూచ్యం చేస్తారు నాయని. 'కిణము' అనే ఖండికలో—

అపర దిజ్ఞాయికా దిగుపోని మనగ
అధినవాన్నుల పతిశుల వనువదమ్ము
తోచు తాంకరి మెఱుపులో తొంగిచూచి

"త్వన్మనోహర రూప లావణ్య రసపు
వెల్లువల రోదసిని కాంతి వేల్లితముగ
చేసెదవు......"

అంటారు. ఇక్కడికి పాదపంచకం మీద అర్ధోక్తరేకాగణం అయింది. ఇదంతా ఏక వాక్యం. మరో విష్వగ్వాక్యాన్ని మొదలిస్తే అది మరీ సాగుతుంది. కాని అర్ధోక్తరేకాగణం తర్వాత షష్ఠపాదాన్ని చిన్న వాక్యంతోనే '... నాదు ప్రేమ కాంక్షించి కాదె?' అనే దానితో పూరిస్తారు. నిజానికి చూస్తే ఈ చిన్న వాక్యం లేందే ఆ విష్వగ్వాక్యం ఉంకీ ప్రయోజనం లేదు. కీలకమైనదాన్ని ఇంత అల్పీకృతం చేసి— మిగతాదాన్ని విస్తృతంచేసి వదింపటంలోపల పాఠకుడికి వాక్యశక్తి ఎంత తొందరగా పొంగుతుందో అంతగానే సుస్థాయికి మరలుస్తుంది. మరో పెద్దవాక్యం వస్తుందనుకునేవారు దీంతో విస్మితులవుతారు. ఈ ఖండికంతా అల్లాగే నడుస్తుంది. ఖండిక చివరి—

"నిజముగా నిన్ను ప్రేమించు నెలతనేని
తనదు సిగ్గుపడగాదె నా పలుకు విన్న"

అంటారు. మొత్తాని కిది పిండీభూతాక్షరాయ.

ఈయన ఏక ద్విక త్రిక పాదాల గీతాలనూ— అష్టపాదాలనూ కల్పిస్తారు. అవి పవిత్రంగా ఉండి ప్రణయౌన్నత్యాన్ని భావింపజేస్తాయి. 'ఈప్సితదేశము' అనే ఖండికలో—

"అది సుధారస మొక్కటి మాటాడునప్పుడు
దాని వాతెరమూలమున నద్దత మనోజ్ఞ
పరిణతుల్ దొక్క ప్రణయభాషణమునగుచు
శ్రోతలో దానిరసన కంటకానిపోదు"

అంటారు (తురీయపాదంలో యతి విరామం). సహజంగానే తన తృప్తితరేఖాత్కృట్యాన్ని మాటిమ్మా వర్షంలో ఏకపాదిగీతంలో—"దాని హృదయపీఠిక నధిష్ఠాత నగుదు" (7)

అంటారు. ఈ ఏకపాదిలోని భావంయొక్క పండినతనం తక్కువగా అన్యత్ర గోచరిస్తుందనవచ్చు. దీనిలోని పావిత్ర్యం—ఔగ్ర్యం గమనీయమైంది. ఈవిధంగా నైకాలున్నవి. కొన్నిచోట్ల ఖండికాదియందు— చాలాచోట్ల ఖండికాంతమందు ఏక, ద్విక, త్రికపాది గీతాలను చేరుస్తారు. తరువాత— లేదా— ముందరి పద్యాలు దీనిలో పర్యవసిస్తాయి. 'పంట్రలి' ఖండికలో—"నావియోగము చిత్రమైనది సఖుండ!" అన్నది ఖండికాదిలోని ఏకపాది. తరువాతి గీతత్రయాభావం ఈ ఏకపాదిలో పర్యవసిస్తుంది (చిత్ర మెల్లా వియోగమయ్యేదో ఆ గీతత్రయిలో వివరిస్తానన్నమాట). అల్లాగే ఏకాకి ఖండికలో అంటారు— "ఓ ప్రణయలోకవాసిని!" అని ఖండికాంతంలోని ఈ అష్టైకపాది. ఈ సందర్భంలో ఖండికలోని త్రిపాదిత్రయి— ఏకపాదిలో పర్యవసిస్తాయి. (ప్రణయలోకవాసిని కావటాన్ని సమర్థిస్తాయన్నమాట) ఈసందర్భంలో తరువాతి విస్తృతభావన అభివ్యక్త పిండం—అనంతం అన్నట్లుగా విరిచాడు నాయని. '—యాత్ర'లో ఈకోణాలు ఎక్కువగా ఖండికాంతాల్లో ఉండటం చూడవచ్చు.

ఒకే భావాన్ని త్రైకీకుల్లో పునరుక్తంచేసి వివిధం అనే భ్రాంతి కలిగే విధంగా రాయటం సుకుమారకవుల పోయే మరోకోరకగా భావిస్తుంది కవితాప్రపంచంలో. ఈయన అక్కడక్కడా ఇల్లాంటివి చేశారు. 'ఎప్పుడో?' అనే ఖండిక దీనికి దర్పణంగా మనం సంగ్రహించవచ్చు. 'తన కోరిక ఎప్పుడు తీరుతుందో?' అనేదే దీనిలో వక్తవ్యాంశం. ఈ రేఖాన్ని దృష్టించుకొని గీతపంచకం నడుస్తుంది. 'ప్రకాశించుట', 'వాసించుట', 'నామీద మం

యుట', 'విందొనర్పుట', 'పాడుట' ఇవన్నీ 'ఎపుడో?' అనే పద్యాంతపదంమీద ఆధార పడిఉంటవి.

నాయని మనం చూచే కొన్ని సామాన్య దృశ్యాలను కవితామయం చేసి అనుభవిస్తాడు. ఉదయపు నీడలు తగ్గుతూ తగ్గుతూ వచ్చి మధ్యాహ్నానికి అలంబనంలో కలసి సాయంత్రానికి ఏ దూరతీరాలకో- రహస్తీరాలకో వెళ్లిపోతుంటాయి. '[illegible]క్రీడ' అనే దీనిలో ఆయన అనుభూతి సాత్త్వికప్రణయ మయింది

"ఉదయసంధ్యానవాంశువు లడుగు-దగ్గ
రిల్ల- ఆకాంతములనుండి మెల్లమెల్ల
కుంచుకొనిపోవు నీడల కొనలవెంట
చేరకొందును నీడల జోడుకూడి.
ప్రబలమధ్యాహ్న తీక్ష్ణతపములలోన
అలసిపోయిన నీడల నంటిపోయి.
ప్రణయభావోద్దీపనవిశ్రాంతి గొనుచు
నీ శరీరాంచలములందు నిలచియుండు.
అపరసంధ్యాప్రకోపము నెమ్మదిగాగ
మంజులాంకితమై సాగి మసలు నీడ
గ్రమ్ముకొనిపోవు నీడల గలసి వెడలి
ఆ యనంతదిగంతమ్ము లావరింతు"

దీనిలో ఆమె నీడనే తాను అన్నంత గాఢ శీలత దృశ్యమాన మవుతుంది. మరొకటి మై పద్యాల్లో గమ్యం ఉంది. అద్యపద్యంలో 'నీడల కొనలవెంట' అన్నాడు. అప్పటికి ఏకత పూర్తిగా రాలేదన్నమాట. ఒకసారి ఏకమైనారా (మధ్యమ పద్యంలో ఈ ఏకత ద్రష్టవ్యం). మళ్ళీ వీడ్పాటు లేదన్నట్లుగా— విశ్వయంగా— తృతీయ పద్యంలో అమృత రాగ— సుధావిధా ప్రణయంతో— రంజించ బడిన 'నీడల గలసి వెడలి'తే విశ్వాత్మత గూడా లభిస్తుంది. అన్నట్లుగా 'ఆ యనంత దిగంతమ్ము లావరింతు' నంటాడు. మరొక చోట స్వచ్ఛ ప్రణయ పరాకాష్ఠా స్థాయి ఉన్నది. 'ప్రేమ ప్రకృతి' అనే ఖండిక ద్వారా వ్యక్తమయింది. ద్వితీయ భాగంలో ఒకే ద్విపాదిగీతం ఉంది. ఈ అర్ధపద్యాన్ని గూడా పూర్వంతో కలిపి ఏకభాగమాత్రఖండికగా చేయవచ్చు. కాని ఈ ద్విపాది ప్రత్యేకత ఆ విధంగా చేయరానిది.

"నీవు నాయందు ప్రణయమ్ము లేకపోవ
నిమ్ము-నాసకలమ్ము-నీకే నిజమ్ము"

అంటాడు ద్వితీయభాగంలో. (ద్వితీయపాదం లోని ద్విత్వము వస్తుకృతయి ఉద్రేకంయొక్క నిశ్చయాన్ని సూచ్యం చేస్తున్నది. ఇది అక్షర సహజంగా గమ్యము). ఆమె తనను ప్రేమించ కున్నా తన సర్వమూ ఆమెకేనట! రసా భాసకు కూడా వెసులుబాటు లేదన్నమాట. (అయితే [illegible] కాదని '[illegible]' ద్వారా గమ్యమవుతుంది). తన ప్రణయమే తనకు నిధానం. అది తప్ప మరోటి జీవితాన్ని నింపెక్కేది లేదు. ఆమె ప్రేమించనీ— ప్రేమించకపోనీ— తన ప్రేమ శాశ్వత మయింది. ప్రేమ శాశ్వతం అనే విషయాన్ని ఒక పౌరాణిక గాథను సంగ్రహించి 'సత్యం శివమ్' లో ఆవిష్కరిస్తాడు—'సత్యవంతు దేవా దికి జన్మనిన్ను—ఎవర కతనినె మది గోరి పెండ్లియాడి— ప్రియుని బావనీ (అమంగ [illegible]మించుగాక. పం-[illegible]) బావదు ప్రేమ యనుచు— విశ్రమమున జాటిపోయె సావిత్రి యొకతె." దీనిలో చిట్టచివరి పదం 'ఒకతె' అనేది విచిత్రకారిగా ఉపయోగించబడింది. ఈ 'ఒకతె' అన్నది ఏకసంఖ్యా బోధకం కాదు. ఈ ఏకసంఖ్యావదాన్ని ప్రయుక్తం చేసి ప్రసిద్ధిని సూచ్యం చేయటం తెలుగు నుడుకు

ంది (అక్కడక్కడా—క్వచిత్తుగా— సిగ్గ త్యాన్ని సూచ్యం చేయటం కూడా కద్దు).

ఈ ప్రణయయాత్ర నిండా నిండారుగా తెలుగుదనం వ్యాప్తమయింది. ప్రతిక్ తెలుగు తనంలోకి పరివర్తితమయి ఏతత్ప్రపంచలో అక్రమించి [illegible]. 'దాగిలిమూత' అనే ఆటమిషగా ఈయన నడిపిన ప్రణయం [illegible]. '[illegible] మాఘర [illegible] - [illegible] ప్రేమం - [illegible] 'సిగ్గి [illegible]' [illegible] తల్లి. [illegible] '[illegible]' [illegible] '[illegible]' [illegible] [illegible] [illegible] [illegible] దృగాక్షేపముందు [illegible] తల్లి [illegible] ముద్దముద' అని ఈ [illegible]. ఈ అన్వేషణ ఇంతటితో ఆగదు. అది అల్లాగే సాగింది. మాతృప్రేమతో [illegible] ఒమే సాగింది.

'తక్కువుండెను లోకాన జాబిగాక
వరసికిసి మిన్నులన్నీ [illegible]
కొంటెతన [illegible] మెరసి
తెంచమనగాని [illegible]'

అంటాడు మరోచోట. [illegible] తరాలుగా ఆమెకూ తనకూ ఉన్న అద్వైతాన్ని నమోకరించి ద్వైతమానం చేసినాడు. పూర్వోక్తదర్శనమంగంటు తెండుకు [illegible] మతుండని భ్రమపడిందినాడు. తల్లి దగ్గర 'నాభిచేతుల మోము పుణ్యదినము' రావాలి. రెండు తనువు- రెండు ప్రణయిని. ఇద్దరు కలిస్తే ఏకతలో పరమేశ్వరత్వం సిద్ధమవటం కుదురుతుంది. దాంపత్యకృతిలో ఇల్లాంటి శిల్పం అనంది— కానిండే గడుసరితనమనంది— అన్నాత్ర విరళంగా దృష్టం.

ఈవిధంగానే గాలిపటము, గవాక్షము— మొదలయినవాటిని తీసికొనికూడా ప్రణ[illegible] అభివర్ణించటం దారా దాగుడుమూతగిం[illegible]. 'గాలిపటము' అనే ఒంటికలో [illegible]. [illegible] (జీవ) మాత్రం [illegible] [illegible] [illegible] [illegible]. అయితే [illegible]—

[illegible] ప్రేమ [illegible] మంతెనాలు.

[illegible]. " आत्माकम्पः कुसुम सदृशः प्रस्तोऽर्वगनानाम् " అన్న [illegible] 'అలు [illegible]'లో 'అందు' [illegible] [illegible] "[illegible] ప్రేమించు [illegible] [illegible]" అని అంటాడు. [illegible] ప్రణయ [illegible] పవిత్రమయింది. [illegible] తనకు [illegible] ఏకోగా లేదు. [illegible] కూడా ప్రణయికి [illegible] కావలసినది.

"ఇది పగిలిపోవు నను భయ మ్మింతవరకు
ఈ తలంపున నిప్పు దాల్చ కింతగాంతి
విరిగిపోయిన చెక్కల దరికిఁ జేర్చి
పే చితికిఁ గాష్ఠముఁగఁ గమ్మించెద నది"

ఈ ప్రణయ భావం ఎంత కఠోరం! తద్విధంగానే ఎంత ఉత్సాహగర్భితం! 'పదవ పగిలిన' అన్న ఈ ఖండికలోని అద్యపాదం ఖండికాంతర్గ పద్యా లన్నిటికీ అధిపాదమే. ద్వితీయ పాదం ఖండమంతా సమానమే. ఉత్తరార్ధం లోనే ఉంది ఉద్వేగం ఆవేదన అంతా. ఈ విధంగా సాగించడంలో ఉత్సాహవైవిధ్యం స్పష్ట మవుతున్నది.

ఉక్తివైచిత్రి కూడా ఉత్తరఖండికల్లో గోచరిస్తుంది. రామరాజభూషణుడు 'కాదేని సి దాయ కొంత సన్నిహితాయ [illegible] పికాను మింతుగాని," అని వసుచరిత్ర తృతీయాశ్వాసంలో అంటాడు. అదేవిధంగా ఈయన కూడా

'ఏ ప్రసన్న మౌగ్ధ్యముల కీల్పించుకొన్న'
చేతనవ్వు [illegible]
కాక ఇది ఏమిటే యూ [illegible]
నవ్వు [illegible] ప్రమాణము [illegible]"

అంటాడు. ఇదే ఖండికలో (పంచశ్రుతిలో తృతీయం) మరో పద్యం కూడా ఇటువంటిదే.

"నావద పరిమళ నవావహమై అనంత-గానపీయూ యుందు [illegible] ఏ అని స్థానురాగ [illegible] పోయ్యుగొనుము పరిక్రమించు" ఎద పరిమళ నవావహమై వెదుకుతున్నది. పోయ్యుగొనుటలో పరిమళం రాగానికి మార్పుబడటం జరుగుతుంది. ముఖ్యంగా పంచశ్రుతి దాకావరకు ఉక్తివైచిత్ర్యానికి దర్పణంగా స్వీకరింపబడుతుంది. అనరీయన పద్యం రాయటంలోనే ఇదంతా పంగ్సహిత మవుతుంది. అయితే ఇవన్ని చదువరియొక్క స్థాయినిబట్టి ఆస్వాద్యమానా లవుతుంటాయి. ఇదంత కూడా చదువరిలోని ఊహాశక్తి మాత్రమే అనటానికి వీల్లేదు. ఎందుకంటె అసలు పద్యమే ఇదా ఊహకు స్థానం! భూమి లేందే దున్నడ మనేది ఎల్లా?

అయితే ప్రస్తుతం ఈయన పద్యం రాయటానికి ప్రయత్నించటంలోనే ఒక విశిష్టత ఉంది. అది ఆయనే చెప్పుకొన్నాడు.

"మనసువుపద్యమ్ము వ్రాయుటయనిన గుండె
పిల్చుకొని నెత్తురుల్ బయల్ [illegible] నట
ఇష్టము పద్యమ్ము [illegible] పొంగించుకొన్న
అనవానుభవ [illegible] నయము"

పద్యం రాయటంలోని ఆయన అనుభూతి [illegible]మయింది. ప్రణయయాత్రలో [illegible] ప్రణయాన్ని పొందినాడు. 'ప్రణయాగ్ని' అనే ఖండికలో—

"[illegible] ఈ యువంత
[illegible]
[illegible]
[illegible]

[illegible] ఖండికలో

"ఇట్లు [illegible] చేసి!
[illegible]
[illegible]
[illegible]
[illegible]"

అంటాడు. ఈ విధమయిన అనుభవం కలిగి ఎప్పుడల్లా ఆయన హృదయంలో [illegible] వ్యాప్తి పొందుతాయి. అందుకని ఎప్పుడూ తన్మయం కోసం తహతహలు పొందుతుంటాడీయన. తన్మూలంగానే 'పంచశ్రుతి' ప్రమోదక ఖండికలో—

"ఈ బహిష్క్రియమ్ము భరింపజాల
నమ్మ నీలోన నైక్య మ్మొనర్చుకొమ్మ"

అంటారు తన 'పరాత్పరము'లో. ఇట్లాంటి ఏకతను గోరి దాన్ని లభింపకొన్నప్పుడు — తత్తత్ అవసరాల్లో మానవ సహజమయిన అద్వైతత్వం కలిగి 'నాదు భాగ్యమ్మునకు నాకు నాకె వెలుగు' అంటారు. ఈద్బ్రహ్మానందం అనితరలభ్యమయి తనకు మాత్రమే ప్రాప్తమయింది. అందుకనే ప. శ్రీ. ప్రతిమ ఖండికలో "మత్పురానేక పుణ్యజన్మముల పంట-జాహ్నవీ స్వచ్ఛపథము. సుధా స్వాదు మూర్తి-వైన నీదివ్యసాన్నిధ్య మందుగొంటి-పుణ్యమికిఁక స్వర్గమున గొంపోవుదునె' అంటారు.


ఈ '—ప్రణయయాత్ర' ను 'శుక్రవారము'తో పూర్తి చేయటంలోని ఔచిత్యం స్పష్టమవుతుంది. స్త్రీలు శుక్రవారాన్ని మంగళప్రదమైందిగా భావిస్తారు. లక్ష్మీపూజలు చేస్తారు. ఆ నాటిని తన యోగంతో పరిమళింపజేయటానికి.

"ప్రేమమయపూర్ణమైన నా హృదయపాత్ర
తడిసినది నీ పరిమళం కలసిన నిశా
నాటిలో కమ్మపిల్లి-తిమ్మెరసపిలి
ప్రాతరుష్ణపవిత్రమైన పచ్చమల్లె

ఆ శ్రీలోకైకజనని పాదాబ్జ సవిధ
భూమి మీలితనేత్రనై మోకరిల్లి
నీవు పూజాసుమమ్మవై నావు—
హృదయ
కర్ణికామూలమున భక్తి కందళించి
అతడు పారవశ్యమ్మున బొదివయూరి
నేను పూవునై పరిమళి నీదుచెంత.
జంటపూవులం అమృత నిర్యాసపార
వశ్యమున రోజని శుక్రవారము వరించె"

అనదు పూర్ణమైనారు. సుకుమారులకు, పావిత్ర్యానికి ఇవి పరాకాష్ఠాయి.

అయితే నాయకునిలో అక్కడక్కడా అనేకంలో వారిని ఒప్పుల చేయపోదు. (సారమున నటించటం-దుర్భరంగాను మొదలైనవి గమ్మాయి) అందుకనే సంకల్పితాలైన కొన్నిటిని ప్రతిభ కప్పిపుచ్చింది. మొదటనే మనవి చేసినాన్ను. ఆ ప్రతిభ మనం శోధించవలసి చేయుక తప్పదు. నిష్కల్మష ప్రణయలోకంలో అన్యాయులం అవటం కూడా తప్పనిది. అయినా అటువ మనంను విస్మరించి "ఈ యమ్మ్యరాజ్యమున మనముద్దరమును నీవు రాణివి- నేను నీ సేవకుడను" అంటారు.



పంట బసవన్న

— శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి

మా కోసమే ఏరు
వాక వచ్చిందీ;
ఏడాది కేడాది
ఏరువాకమ్మ.

పున్నమను క్షేత్రలో
పొంగింది ఏరు;
కుప్ప తెప్పల పూలు
కొప్పులో ముడిచి.

బస బసల పొంగింది
బసవన్న ఒడలు;
బసవన్న కొమ్ములకు
పసుపు పూసేము.

బసవన్న కొమ్ములే
పసుపు కొమ్ముల్లు;
పంకించు కొమ్ములకు
కుంకుమపు బొట్టు.

తలపాగ దించేము
తలలు వంచేము;
బిడ్డైన బసవన్న
అడ్డు వంచన్న.

టెంకాయ కొట్టేము
శంకరుని నంది—
అంకెకూ రావన్న
ఆంకెల్లు మాని.

పన్నురా కోటేరు
పారేరు ఓప్పా!
శకునాలు చొప్పవి
సాగిపోదాము.

మా కోసమే ఏరు
వాక వచ్చిందీ
ఏడాది కేడాది
ఏరువాకమ్మ.



కథానిక :

వరక్రయం

— శ్రీ వల్లపురెడ్డి

"శేఖరం! ఇవాళ ఉదయం వల్లీ తల్లి వార్త తెచ్చింది. తిలక్‌పురంలో ఒక సంబంధం ఉందట. పిల్లవాడు బుద్ధిమంతుడని కూడా చెప్పింది. నువు వెళ్ళి ఒకమారు చూసిరా నాయనా! వీలయితే అబ్బాయి నలివంక్రమ్ముణ్ని వెంబడించుకురా."—వెంకటగిరి తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న యంత్రం లాగ ఆదేశించాడు కొడుక్కి.

"కాని నాన్నగారూ, మనమింకా పెళ్ళి విషయం నిర్ణయించుకునే లేదు..." అంటూ తండ్రి కేసి ప్రశ్నార్థకంగా చూశాడు శేఖరం.

"పెళ్ళి సంగతి మనం అనుకున్నంత వరకూ నిర్ణయించుకోలేం నాయనా! ఎన్నాళ్ళని అమ్మాయి ఇంట్లో కూర్చుంటుంది? కొంత నయం, కొంత నష్టం; ఎట్లాగో భరించాలి."

"సరే నాన్నగారూ, మీరు చెప్పినట్లైతే వెళతాను. కాని..." మాటలు పెదవి దాటి గొంతులో ఆగిపోయాయి.

"ఏమిటి సందేహిస్తున్నావు శేఖరం? అమ్మాయిని చూసిరావటంలో అభ్యంతరమేమిటి?"—ఆలోచనగా కళ్ళు పైకెత్తి కొడుకు ముఖంలోకి చూశాడు వెంకటగిరి.

"ఏమీ లేదు; వాళ్ళు వరకట్నం ఎంత ఇస్తారని అడిగి రమ్మంటావా అని."

"వెయ్యి, పదిహేను వందలకంటే అధికం ఉండదని చెప్పు."

"సరే. ఎల్లుండి గురువారం బాగుంటుంది. వెళతాను. ఐనా నా కేమీ నమ్మకం లేదు. చూడాలి మరి" అంటూ లోలోనే భారమైన నిట్టూర్పు నొకదాన్ని వదులుకుంటూ, ఎడ్లను తోలుకుని పొలానికి వెళ్ళిపోయాడు.

• • • •

శేఖరం, అతని నలుగురు చెల్లెళ్ళూ వెంకటగిరి సంతానం. పెద్దమ్మాయి లక్ష్మికి ఇరవై సంవత్సరాలు దాటినా ఇంకా పెళ్ళికాలేదు. మిగతా ముగ్గురూ ఆమె తరువాత రెండేసి సంవత్సరాల వ్యవధానంతో పుట్టినవాళ్ళే కనుక,

అందరికంటే చిన్నమ్మాయి చంద్రకూడా పెళ్ళి ఈడుకు వచ్చిందనే చెప్పాలి. అయితే ఎవ్వరికీ పెళ్ళి కాకపోవడానికి కారణం వాళ్ళ సంసార పరిస్థితి తప్పితే మరొకటి కాదు.

వెంకటగిరి మిక్కిలి చిన్నరైతు. పదెకరాల మెట్ట, ఒక ఎడ్లజత మినహాయించి అతనికి వేరే ఆస్తి నాస్తి. అదైనా మేలురకం భూమి కాకపోవడం మూలాన్ని—రాత్రింబవళ్లు కష్టించినా—ఇంటివాళ్లని చాలా కష్టంగా పోషించ గలుగుతున్నాడు. ఈ విధమయిన ఇబ్బందిచేతనే శేఖరానికి పల్లెటూరి వీధిబడి చదువు వినా ఉద్యోగానికి పనికివచ్చే చదువు చెప్పించలేక పోయాడు. ఈ పల్లెటూర్లోని చదువు విజ్ఞాన సముపార్జనకు, ఉద్యోగానికూ అంతగా పనికి రాకపోయినా, కొడుకులను గురించి మావాడు ఫలానా నగరంలో ఫలానా డిగ్రీ చదువు వెలిగిస్తున్నాడని చెప్పుకుని పెళ్ళి పేరాల్లో దమ్ము కుప్ప పోసుకునేందుకు అనువుగా ఉంటుంది. వెంకటగిరి కుటుంబాన్ని ఎప్పుడూ ఒకకంట కనిపెడుతూన్న దైవమే శేఖరాన్ని వదలక్క ప్రయోజనకారి అయిన విద్యాభ్యాసం చేయించింది.

ఐనా, శేఖరం ఉద్యోగ ప్రయోజనం ఏమీ పొందలేదు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రికి అన్నివిధాలా సాయపడుతూ వ్యవసాయం పనులు యావత్తూ తనే చూస్తున్నాడు. చెల్లెళ్ళ వివాహాలకై ప్రయత్నం కూడా చేస్తున్నాడు.

వెంకటగిరిని అతని స్థితిగతుల్ని బట్టి ఒక్కమాటలో వివరించాలంటే అతను అనేక భారతదేశంలో ... కుటుంబపోషణ ... కష్టాలు పడుతూ ... పెళ్ళిళ్ళు చెయ్యలేక ... సాగుతున్న వారందరిలో ... మనిషి అనొచ్చు.

శేఖరం ఇంచుమించు ముప్ఫయి సంవత్సరాల వాడవుతున్నా వెంకటగిరి అతనికి పెళ్ళి చెయ్యలేకపోయాడు. ఇంగ్లీషు చదువేమీ చదివించకపోవడం కారణంగా ధనం కలవాళ్ళెవరూ తమకూతుళ్ళకై వరుణ్ణి అన్వేషిస్తూ శేఖరం దాకా రాలేదు. మధ్యతరగతి కుటుంబాల్లోని వారెవరైనా వరకట్నాలివ్వ లేక వెంకటగిరితో వియ్యం నెరపటానికి వచ్చినా 'అమ్మాయికి బంగారం ఎంత పెడ్తారు?' అనే మాటతో అది ఎగిరి పొయ్యేది. బంగారం పెట్టే తాహతే ఉంటే తమ కూతుళ్ళ పెళ్ళిళ్ళు ఏ విధాన్నైనా చేసిఉండక పోవునా? అతి లేద

కుటుంబాల్లోని కన్యనైనా కోడలినిగా స్వీకరించేందుకు వెంకటపతికిగాని, భార్యగా చేసుకునేందుకు శేఖరానికి గాని ఏ అభ్యంతరాలూ లేవు. ఐతే, వారితోనూ చిక్కే వచ్చిపడింది. వాళ్లు కన్యాశుల్కం రూపేణా కొంత విత్తం కావాలనడమే ఆ చిక్కు.

సాంఘికాచారాల ననుసరించి వెంకటపతి వరాన్వేషణార్థం ఎవరికి వెళ్లినా, వెళ్లిన చోటల్లా, అన్నిటికంటె ముందుగా "వరకట్నం ఎన్ని వేలిస్తారు?" అనే ప్రశ్న ప్రత్యక్షమయ్యేది.

"మొదట అమ్మాయిని చూపించండి, తరువాత లావాదేవీల విషయం మాట్లాడుకుందాం"— అనేవాడు వెంకటపతి.

"అమ్మాయిని తరువాత చూద్దురు గానీ! మొదట ఈ విషయం తెమిలితే అన్నీ సవ్యంగా జరిగిపోతాయి."— ఇది కన్యాదాతల తుది సమాధానం.

ఈ ప్రయత్నంలో వెంకటపతికి [illegible]

• • • • •

[illegible] శేఖరం అవుపించాడు. [illegible] 'నాన్న గారూ, అమ్మాయి [illegible] అయితే [illegible]'— అన్నాడు.

"అయితే, [illegible]?"— సంతోషమూ, ఆశ్చర్యమూ ప్రస్ఫుటమవుతున్న ముఖంతో ప్రశ్నించాడు.

"[illegible] డియారం, వెండికంచం, వెండిచెంబూ, వెండిగ్లాసు ఇత్యాదివన్నీ [illegible]."

ఈ సమాధానం పూర్తికాకుండా వెలువడేసరికి వెంకటపతికి కాళ్ళ క్రిందనించి భూమి తొలగిపోయినట్లయింది. దాదాపు శ్వాస ఆగిపోయింది. మరో క్షణంలో తల తిప్పటంవల్ల, కూలబడేవాడే కాని శేఖరం పట్టుకున్నాడు.

మెల్లగా ఖాట్మీద పరుండబెడ్తూ, "ఏమైంది నాన్నా!" అన్నాడు గాద్గదికంగా.

"ఏమీలేదు. కొంచం నీళ్లు పట్టుకురా. దాహం" అస్పష్టంగా పలికాడు వెంకటగిరి.

శేఖరం చేరువనివున్న ఒక బావి దగ్గరికి పరుగెత్తాడు. సమయానికి పాత్ర ఏమీ లభించకపోవడంవల్ల ఉత్తరీయాన్ని నీటిలో తడిపి పట్టుకొచ్చాడు. జాగ్రత్తగా నం[illegible]డినోటిలో కొంత నీటిని పిండి, తడిగుడ్డతో ముఖాన్ని తుడిచాడు. శేఖరం జరిపిన ఇలాంటి ప్రక్రియలో కొంచం తేరుకున్న వెంకటగిరి భారంగా అడుగులు వేస్తూ [illegible] చేస్తున్నాడు.

వల్లీ తల్లి చెప్పిన మాటల్లో అబ్బాయి అంతగా చదువుకున్నవాడు కానిది [illegible] వరకట్నం పెద్ద మొత్తాములో అడగకపోవచ్చుననే నమ్మకంతో గోపాలపురానికి శేఖరాన్ని పంపాడు. కాని తానెగురవిడిచిన ఈ ఆశాపక్షి [illegible] నిరాశామార్గ[illegible]ప్రభాతంచేత రెక్కలు విరిగి క్రిందపడింది.

* * * * *

[illegible] వివాహం అనే పవిత్రక్రియను [illegible] మార్చా దిస్తున్న సమాజంమీద లక్ష్మికి ఒక విధంగా కసి మొదలైంది. తన పెళ్ళినిగురించి ఏమీ బాధపడవద్దని [illegible] ఎన్నోమార్లు చెప్పింది. కాని లాభం శూన్యమైంది. వాళ్ళ ప్రయత్నాలు వాళ్లు చేస్తూనేవున్నారు.

తిలక్‌పురం సంబంధం కూడా కలిసిరాకపోయిందన్న వార్త లక్ష్మి తల్లికి తెలిసింది. ఎదిగిన ఆడపిల్లలు ఉంటే [illegible]బాధతో ఆమె అసలే కట్టెపుల్లగా మారిపోయివుంది. ఈ వార్తవిని గుండె పగిలిపోయేట్లు దుఃఖించింది తన కడుపులో పండినఫలాల నొసటిరాత అలా ఉందని.

తల్లి ఏడుస్తుంటే చూసి సహించలేకపోయింది లక్ష్మి. దగ్గరికి వెళ్లి కన్నీళ్లు తుడిచి, "ఎందుకమ్మా ఏడుపు? మా పెళ్లిళ్ళ విషయమై మీరేమీ బాధ పడకండని ఎన్నిసార్లు చెప్పాను? ఐనా మీ పట్టే మీది. ఇదేమీ బావులేదు. ఆడ పిల్లలమై పుట్టి ఇంట్లో ఉండడం మీకు ఏమాత్రం కష్టం కలిగిస్తున్నా త్వరగా చెప్పేయండి. ఏదో మార్గం చూసుకుంటాం."— అంది ఆ మాటల్లో అనునయింపదగని శోకంతో అలక కూడ ధ్వనించింది.

"కాదమ్మాయ్!" లక్ష్మినోటికి అరచేతిని అడ్డంగా ఉంచుతూ వేదనాన్విత మైన కంఠంతో అంది, "మీరు బరువని మేం అనలేదమ్మా. చెట్టుకాయలు చెట్టుకు బరువా? కాని, మాకూ కొన్ని కోరికలుంటాయి. అల్లుళ్ళనీ, మనమలనీ చూసి సంబరపడాలని ఉంటుంది."

ఈ సమాధానం ఒక విధంగా సరైందే, కాని ఆమె మనస్సులో ఉన్న దానికి కేవలం వ్యతిరేకం. అల్లుళ్ళతోనూ, మనమలతోనూ [illegible] సంసారం [illegible] విషపూరిత [illegible] ఆమెకు ప్రధానమైన సమస్య. [illegible] ఒక్కొంది అవతలి [illegible] కూడా [illegible].

[illegible]

* * * *

లక్ష్మి [illegible] ఉండగానే మళ్ళీ జబ్బు పట్టుకుంది. [illegible] ఆమెను పట్నం తీసికెళ్ళి [illegible] పెద్ద డాక్టర్లతోనైనా సరైన చికిత్సచేయించక పోతే ప్రాణాపాయం సంభవిస్తుందని [illegible].

వెంకటగిరి భార్యని పట్నం తీసుకెళ్ళ ప్రయత్నం చేశాడు. ఆమె ఒప్పుకో లేదు. ఆమెకు బాగా తెలుసు వాళ్ళ [illegible] అలాంటి [illegible] కోసం కొంటకే పట్నంవెళ్ళి [illegible] ఖర్చుపెట్టినప్పటికీ ఆరోగ్యం పొందలేక పోయిన సంగతి. అందుకే రాను రానంది. కాని వెంకటగిరి ఆమె అనంగీకారాన్ని లక్ష్య పెట్టకుండా బలవంతంగా పట్నంలో ఉన్న ఆస్పత్రికి తీసికెళ్ళాడు. వైద్య పరీక్ష జరిగాక అది క్షయ అని తేలింది. వెంకటగిరి ఆశలు నడిసముద్రంలో మునిగి పోయినై. డాక్టరు రెండువందల రూపాయలు ఖర్చు పెడితేగాని రోగ నివారణ సాధ్యపడదన్నాడు. ఈ మాటవిని అతనికి కొంత ధైర్యం చిక్క బట్టింది.

లక్ష్మి పెళ్ళి నిమిత్తం ప్రోగుచేసిన ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయల్లోంచి రెండువందలు డాక్టరుకు అంజలిపట్టి, రోగికి పరిచర్యలు చేయటానికి లక్ష్మిని నియమించి ఇంటికి వెళ్ళిపోయాడు వెంకటగిరి.

* * * *

ప్రాణాల మీది ఆశలు వదులుకుంటున్నారు. తల్లికి ధైర్యం చెప్పడానికి లక్ష్మి, "అమ్మా, నువ్వేం దిగులు పడకు. డాక్టరు తప్పకుండా నీవు కోలుకుంటా వని [illegible]. మంచి మందులు కొనుక్కోమని రెండువందలరూపాయలు కూడా ఇచ్చి వెళ్లాడు," అంటోంది.

అసలే మహా [illegible]తో బాధపడుతున్న ఆమెకు లక్ష్మి చెప్పిన సంగతి పిడుగుపాటుగా తోచింది. [illegible] రెండువందల రూపాయలు [illegible] చెప్పవలసిన [illegible]యింది. [illegible] ముఖం [illegible]గా [illegible]తూ, [illegible] మొత్తంలోంచి రెండువందల రూపాయలు [illegible] పూర్తిగా [illegible] చేసివేసింది. ఆమెకు [illegible] పూర్తిగా [illegible] కొంచెం కన్నుమూత పడిం [illegible] లేదు. మళ్ళీ ఆలోచనలు అంతు లేకుండా.

తల్లిలో లక్ష్మి [illegible] మాట్లాడాలని ప్రయత్నించేది. కాని ఆమె నుండే జవాబులు అర్థంలేని ప్రలాపనలు. కలవరింతలు.

"ఏమండీ! చూశారా? [illegible] ఎముక పెట్టుకుని పుట్టిన [illegible] ప్రపంచమంతా గాలించాం. ఏదో చిన్ననాటి మైత్రి నాయుడు కృష్ణవేణికి. ఎంత మంచిదో చూశారా? అంతమంచిది ఈ లోకంలో ఎవ్వరూ లేరంటే నమ్మండి. కాకపోతే చిల్లికానీ వరకట్నమైనా అడక్కుండా మనలక్ష్మిని తన కోడలుగా చేసుకుంటుందా?... ఇక అబ్బాయి మాత్రం ఏం తక్కువనీ? వాడు నిజంగా ఆ తల్లి కడుపులో పుట్టాల్సినవాడే... హృదయం లేని వాళ్ళకి నలుగురు, బోలెడు కుమారులుంటే ఏంలాభం? మా కృష్ణవేణి ఒక్క కొడుకుతో సరి తూగుతారా? ఇంకేం? మన లక్ష్మి ఇల్లాలయింది. అల్లుడూ, సంతానం... ముచ్చట్లూ...". వెంటనే "ఒరేయ్, శేఖరం! శేఖరం! ఎక్కడికెళ్ళాడు వీడు? అబ్బా! వాడికెప్పుడూ పొలంగొడవే. పుట్టిన కోడల్ని కళ్ళారా చూసేందుకు కూడా తీరికలేదు వాడికి. ఏమమ్మా లక్ష్మీ! నువునాకు మాటివ్వాలి. మీ అన్నయ్య

"కాదమ్మాయ్!" లక్ష్మినోటికి అరచేతిని అడ్డంగా ఉంచుతూ వేదనాన్విత మైన కంఠంతో అంది, "మీరు బరువని మేం అనలేదమ్మా. చెట్టుకాయలు చెట్టుకు బరువా? కాని, మాకూ కొన్ని కోరికలుంటాయి. అల్లుళ్ళనీ, మనమలనీ చూసి సంబరపడాలని ఉంటుంది."

ఈ సమాధానం ఒక విధంగా సరైందే, కాని ఆమె మనస్సులో ఉన్న దానికి కేవలం వ్యతిరేకం. అల్లుళ్ళతోనూ, మనమలతోనూ కూతుళ్లుపడే సంబరం అంటే సంఘపు విషపూరితమైన చూపులనించి తప్పుకోవటం ఆమెకు ప్రధానమైన సమస్య. ఇదొక్కటి ఉండకపోయినట్లయితే కూతుళ్ళని తన ఒళ్ళోంచి అవతలికి పోనిచ్చేది కూడా కాదు.

గుండెసీద కుంపటిలా ఉన్న ముగ్గురు కూతుళ్ళ పెళ్లి సమస్యని మోయ లేక లక్ష్మి తల్లి మంచంపట్టింది. దగ్గూ, జ్వరమూ పట్టుకున్నాయి. ఈ వరుస రెండూ, రెండున్నర సంవత్సరాలదాకా నెట్టుకొచ్చింది. శేఖరం, అతని తండ్రీ ఈ మధ్యకాలంలో రతీదేవిని తలపించగల సౌందర్యవతి లక్ష్మికోసం ఎన్నో సంబంధాల నాశించి ఊరూ ఊరూ గాలించారు. కాని దౌర్భాగిని అయిన ఈ 'రతి' కోసం ఒక్క మదనుడు కూడా జన్మమెత్తలేదు. ఒకవేళ ఎత్తినా, అతణ్ణి డబ్బుగల ఏ రతీదేవో తన ధనరాశిలో కప్పివేసుకుంది.

* * * *

లక్ష్మి తల్లి ఆరోగ్యం మరీ దిగజారిపోయింది. వెంకటగిరికి ఉన్న సమస్య ఉండగానే మరో సమస్య వచ్చిపడింది. ఊళ్ళో పెద్దలంతా తక్షణం ఆమెను బస్తీ తీసికెళ్ళి ఏ గవర్నమెంటు ఔషధశాలలోనైనా సరైన చికిత్సచేయించక పోతే ప్రాణాపాయం సంభవిస్తుందని సలహానిచ్చారు.

వెంకటగిరి భార్యని బస్తీ తీసికెళ్ళ ప్రయత్నం చేశాడు. ఆమె ఒప్పుకో లేదు. ఆమెకు బాగాతెలుసు వాళ్ళ ఊరి ప్రభాకరశాస్త్రి అలాంటి దగ్గు రోగం కోసమే బస్తీ వెళ్ళి వేలకువేలు ఖర్చుపెట్టుకున్నప్పటికీ ఆరోగ్యం పొందలేకపోయిన సంగతి. అందుకే తాను రానంది. కాని వెంకటగిరి ఆమె అనంగీకారాన్ని లక్ష్య పెట్టకండా బలవంతంగా సమీపంలో ఉన్న బస్తీకి తీసికెళ్ళాడు. వైద్య పరీక్ష జరిగాక అది కాస్తా క్షయ అని తేలింది. వెంకటగిరి ఆశలు నడిసముద్రంలో మునిగి పోయినై. డాక్టరు రెండువందల రూపాయలు ఖర్చు పెడితేగాని రోగ నివారణ సాధ్యపడదన్నాడు. ఈ మాటవిని అతనికి కొంత ధైర్యం చిక్క బట్టింది.

లక్ష్మి పెళ్ళి నిమిత్తం ప్రోగుచేసిన ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయల్లోంచి రెండువందలు డాక్టరుకు అంజలిపట్టి, రోగికి పరిచర్యలు చేయటానికి లక్ష్మిని నియమించి ఇంటికి వెళ్ళిపోయాడు వెంకటగిరి.

* * * *

ప్రాణాల మీది ఆశలు వదులుకుంటూన్న తల్లికి ధైర్యం చెప్పడానికి లక్ష్మి, "అమ్మా, నువ్వేమీ దిగులు పడకు. డాక్టరు తప్పకుండా నీవు కోలుకుంటా వని హామీ ఇచ్చాడు. మంచి మందుల కొఱకు నాన్న రెండువందలరూపాయలు కూడా ఇచ్చి వెళ్ళాడు," అందొకనాడు.

అసలే రుజాగ్రస్తతతో బాధపడుతున్న ఆమెకు లక్ష్మి చెప్పిన సంగతి పిడుగుపాటుగా తోచింది. డాక్టరుకు తనభర్త ఏవిధంగా రెండువందల రూపాయలు చెల్లించ గలిగాడో లక్ష్మి తల్లికి ఎవరూ చెప్పనవసరం లేకపోయింది. శరీరంలోని కొన ఊపిరులని నిలుపుకుని, క్షణమొక గండంగా గడుపుతూ, అహోరాత్రాలు కష్టించి కూర్చిన మొత్తంలోంచి రెండువందల రూపాయలు తరిగిపోయినాయనే చింత ఆమెను పూర్తిగా పిచ్చిదాన్ని చేసివేసింది. ఆమెకు రాత్రిళ్ళు పూర్తిగా నిద్ర పట్టడం లేదు. ఎప్పుడేనా కొంచం కన్నుమూత పడిం దంటే సరి నక్షణమే ఏదో భయంతో ఉలికిపడి లేచేది. మళ్ళీ ఆలోచనలు అంతు లేకుండా.

తల్లితో లక్ష్మి ఉండుండి మాట్లాడడానికి ప్రయత్నించేది. కాని ఆమె పొందే జవాబులు అర్థంలేని ప్రేలాపనలు. కలవరింపులు.

"ఏవండీ! చూశారూ? కృష్ణను ఎదుటపెట్టుకుని పుడిసెడు నీటికొఱకు ప్రపంచమంతా గాలించాం. ఏదో చిన్ననాటి మైత్రి నాకూ కృష్ణవేణికి. ఎంత మంచిదో చూశారా? అంతమంచిది ఈ లోకంలో ఎవ్వరూలేరంటే నమ్మండి. కాకపోతే చిల్లికానీ వరశుల్కమైనా అడక్కుండా మనలక్ష్మిని తన కోడలుగా చేసుకుంటుందా?... ఇక అబ్బాయి మాత్రం ఏం తక్కువనీ? వాడు నిజంగా ఆ తల్లి కడుపులో పుట్టాల్సినవాడే... హృదయం లేని వాళ్ళకి నలుగురు, బోలెడు కుమారులుంటే ఏంలాభం? మా కృష్ణవేణి ఒక్క కొడుకుతో సరి తూగుతాడూ? ఇంకేం? మన లక్ష్మి ఇల్లాలయింది. అల్లుడూ, సంతానం... ముచ్చట్లూ...". వెంటనే "ఒరేయ్, శేఖరం! శేఖరం! ఎక్కడికెళ్ళాడు వీడు? అబ్బా! వాడికెప్పుడూ పొలంగొడవే. పుట్టిన కోడల్ని కళ్ళారా చూసేందుకు కూడా తీరికలేదు వాడికి. ఏఁవమ్మా లక్ష్మి! నువునాకు మాటివ్వాలి. మీ అన్నయ్య

కొడుక్కి నీ కూతుర్ని ఇవ్వాలి. వాడిపక్షాన నేనడుగుతున్నా, నువ్వు "ఊఁ" అనాలి. లేకపోతే నే నొప్పుకోను అఁ,"... ఆ మరుక్షణమే... "మీరు ఎంత పొరపాటుచేశారండి! రెండువందలు కాదు; వెయ్యి ఖర్చుపెట్టినా నేను బ్రతుకు తాననా? అమ్మాయి పెళ్లి ఇంకెలా జరుపుతారు? దాని పాపం నేను కొని పోతున్నాను..." ఇలా కొన్నిసార్లు బాధతో కుమిలిపోతూ ఉండడం పరిపాటి అయింది. రుజాగ్రస్త ఐన మాతృదేవి శయ్యా ప్రక్కని కూర్చుని, కళ్ళలో నీరు నింపుకుంటూ, ఆమె నోటిగుండా వెలువడే అర్థరహితమైన మాటలకి కొన్ని కొన్నిసార్లు అర్థాలు కల్పించుకుంటూ, ఏదో ఆలోచించుకుంటూ ఉండేది లక్ష్మి.

ఈ విధంగా కొన్నాళ్ళు గడిచాక, ఉన్నట్లుండి ఒకనాడు ఆ వృద్ధ మూర్తిలో చైతన్యం అవ్రుపించింది. మంచం మీదినించి, సరిగ్గాలేవలేని ముసలిది తానే చురుకుగా అటూ ఇటూ తిరుగుతూ స్వాస్థ్యులకిమల్లే తిండికూడా బాగానే తింది. భార్యని చూడటానికి వచ్చిన వెంకటగిరి ఆమెకు నెమ్మదించినట్లుగా తలచి, మరేమీ బెంగలేదనుకుని, ఊరికి వెళ్ళాడు. కాని నాడు ఆమెలో కలిగిన చైతన్యం ఆరిపోయేముందు దీపంలో ప్రభవించే వెలుగులాంటిదని ఎవరూ అనుకోలేదు.

అదేరోజు రాత్రికి, లోకమంతా గుఱ్ఱుపెట్టి నిదురిస్తున్నప్పుడు, రోగిలో దగ్గు తిరిగివిజృంభించింది. శ్వాసపీల్చుకోవడానికైనా తెరిపిలేకుండా పది పదిహేను నిమిషాలు నిలిచిందది. లక్ష్మి ఉలికిపడిలేచి నీళ్లు పట్టుకొచ్చింది. రెండు గుటకలు మ్రింగిన తరువాత రోగికి శ్వాస యథాలాపంగా మారింది. కాని ఆమె రెండేళ్ళ నించి ఎంత బలహీనత పొందిందో, అంతకంటే రెట్టింపు బలహీనత ఈ పదిహేను నిమిషాలలో పొందింది. ప్రక్కనవున్న కూతురుతో "లక్ష్మి, నాకు జబ్బుకుదిరింది. ఇక నాకేమీ భయంలేదు. నీ పెళ్ళి చూస్తానో లేదో అనుకున్నాను. భగవంతుడు నీ పెళ్ళి చూడాలనే నా కోరిక నెరవేర్చడానికే నన్నింకా బ్రతికేట్లుచేశాడు. మనం ఇంటికి పోదాం. నీ పెళ్లి తప్పకుండా జరుగుతుంది. ఆ సమయంలో నేను సత్యనారాయణ వ్రతం చేస్తాను:"—ఇలా అంటూవుండగానే ఆమెకు వెక్కిళ్లు ప్రారంభమైనై. ఆమె కళ్ళముందు మసక చీకటి క్రమ్ముకుంది. నెమ్మదిగా లక్ష్మిని దగ్గరికి తీసుకుని తల నిమురసాగింది.

ఇదంతా చూసిన లక్ష్మికి భయంతో ఒళ్ళంతా కంపరం ప్రారంభమైంది. దుఃఖం చేత, తల్లితో మాట్లాడుదామంటే పెదవులు వణకినయి. ఒక కేక పెట్టి డాక్టరు దగ్గరికి పరుగెత్తింది.

డాక్టరు వచ్చాడు. వృద్ధురాలిశరీరాన్ని పరీక్షించి తల అడ్డంగాఊపాడు. లక్ష్మి గొంతు చించుకుని గోడుగోడున ఏడ్చింది.

వార్త అందగానే వెంకటగిరి, శేఖరం, చంద్రం ఇత్యాదులు పుట్టెడు దుఃఖంతో వచ్చి మృత దేహాన్ని ఊరికి తీసికెళ్ళి దహనక్రియలు జరిపారు.

లక్ష్మికి మౌనరోగం పట్టుకుంది. ఎవరితోనూ సరిగా మాట్లాడదు. తల్లి మరణానికీ, కుటుంబంలోని దినదిన గండాలకూ మూలకారణం తనే ననే నిర్ణయానికి వచ్చింది.

* * * *

ఇంటికి పెద్దాదిక్కు—లక్ష్మితల్లి—గతించి సంవత్సరానికి సమీపిస్తుంది. తమకున్న దుఃఖాన్ని ఒక మూలకు నెట్టి లక్ష్మి వివాహ ప్రయత్నాల్లో చిక్కుకుని తన్నుకో మొదలెట్టారు తండ్రీ, లన్నా.

జీవితంలో ఎన్నోనాళ్ళుగా ఆచరించిన భీకర మౌనవ్రతాన్ని భంగపరుస్తూ ఒకనాడు లక్ష్మి, "నాన్నా, ఒకమాట" అంది.

"ఏమిటి, తల్లీ!"— అన్నాడు వెంకటగిరి ఆప్యాయంగా కుమార్తెను దగ్గరికి తీసుకుని నుదుటిని ముద్దెట్టుకుంటూ.

"మన దేశంలో పుట్టిన ఏ అమ్మాయీ తన పెళ్ళిని గురించి తలిదండ్రులతో ప్రస్తావించదు. ఐనా, నాకు ఆ పని తప్పడం లేదు. మీరేమీ అనుకోకుంటే...".

"చెప్పమ్మా, చెప్పు. ఏమిటది ?"— ఆతృతతో అన్నాడు.

"బస్తీలో ఉన్నప్పుడు అమ్మగారు నాకొక వరుణ్ణి నిశ్చయించిపోయింది. ఇన్నాళ్ళూ చెప్పలేక పోయాను. అమ్మ పుట్టింటికిపోయే దారిలో 'కుమ్మరిపల్లె' అని ఒకఊరుంది. ఆ ఊళ్ళో కృష్ణవేణి అనే పేరుగల ఒకామె అమ్మకు స్నేహితురాలు. వరకట్నం ఏమీ అక్కర్లేకుండా నన్ను కోడలుగా చేసుకుంటానందిట. నేను కూడా ఆమెను చూశాను. ఆమె కొడుకునీ చూశాను. మీ కిష్టమైతే..."

వెంకటగిరి ఊహలు పరువెత్తినంత మేరలో అలాంటి పేరూ, అంతటి ఉదార బుద్ధి కల స్త్రీ ఎవరూ కన్పడలేదు తన భార్య మిత్రురాండ్రలో. అసలు ఆమె వయస్యల సంగతి తనకంతగా తెలీదు. ఎందరో స్నేహితురాండ్రనిగురించి ఎప్పుడప్పుడుచెప్పింది. ఐనా వారిపేర్లు అతనికి జ్ఞాపకంలేవు. ఏమో ! కృష్ణవేణి ఉండొచ్చు ననుకున్నాడు. "కాని లక్ష్మి, నీకు తెలుసుగా ; అంత దగ్గరి సంబంధం— మీ మేనమామ కొడుకు గోపాలం— ఏవో కొన్ని వెండితునకల

కొలికు అమ్ముకుపోయిన సంగతి. మరి, ఈ స్నేహ బాంధవ్యాలు ఎలా నమ్మాలి ? రక్త బాంధవ్యాలే తెగిపోయినప్పుడు''— అన్నాడు.

''కాదు నాన్నగారూ, నాకు పూర్తిగా నమ్మకముంది; వాళ్ళు ఒప్పుకుంటారు'' అని లక్ష్మి దృఢంగా పలికే సరికి వెంకటగిరి ''సరేనమ్మా! మీ అమ్మ అభిప్రాయం అదే అయితే తప్పకుండా ఒకసారి వెళ్ళి కనుక్కువద్దాం. ఇంత వరకు కావలసినన్ని విఫల యత్నాలు జరిగినయి. అందులో ఇదీ ఒకటి'' అనక తప్పలేదు.

* * *

సంబంధం చూసి రావడానికి వెంకటగిరి ప్రయాణమయ్యేసరికి లక్ష్మి కూడా మంచి చీరా, రవికా ధరించి సిద్ధమయింది. వెంకటగిరి కూతురు వేషం చూసి, ''నువ్వెక్కడికమ్మా ?''— అన్నాడు.

''నేనూ వస్తాను నాన్నా,''— అంది లక్ష్మి.

''ఇదేమిటమ్మా విడ్డూరం ? మన సమాజంలో ఇలా ఎప్పుడేనా జరిగిందా ?''— వరుణ్ణి చూట్టానికి వధువు స్వయంగా వెళ్ళడం హైందవ ఆచారానికి కేవలం వ్యతిరేకం అని అతని అభిప్రాయం.

''మన సమాజంలో వరశుల్కం లేకండా ఎక్కడేనా పెళ్ళి అంటూ జరుగుతుందా ?''— లక్ష్మి ఈ మాట అనడంతోనే వెంకటగిరి నోరు కట్టుబడిపోయింది. అతని కాశ్చర్యం వేసింది. తన కూతురు ఇంత పెద్దమాట ఎలా అనగలిగిందా అని. లక్ష్మి మళ్ళీ అంది: ''మీరు ఇతరమేమీ భావించకండి నాన్నా. పెళ్ళిచూపులకి వెళ్ళనప్పుడు నన్నుకూడా పొమ్మంది అమ్మ. నన్నుచూస్తే కృష్ణవేణికి అమితప్రేమ. అంచేత ఆమె నన్ను తిరస్కరించదు.''

తండ్రి అంగీకరించాడు. లక్ష్మి తన ముగ్గురు చెల్లెండ్రను కౌగలించుకుని లోలోనే బావురుమంది. కళ్ళలోంచి నీటిని జారకండా ఆపలేకపోయింది. ''శుభకార్యార్థం వెళ్ళేప్పుడు కన్నీళ్ళేమిటమ్మా ?'' అని మందలించాడు శేఖరం. అన్నగారి పాదధూళి తీసుకుని తండ్రిని వెంబడించింది లక్ష్మి.


బస్సుమీద రైల్వేస్టేషనుదాకా వెళ్ళారు తండ్రీకూతుళ్ళు. లక్ష్మి చెప్పిన ఊరికి వెళ్ళాలంటే రైలుమీద ప్రయాణంచెయ్యాలి ఒక పాతిక మైళ్ళు. పదకొండు గంటలవేళకు రైలు ప్లాటుఫారం మీదకు వచ్చింది. జనసమ్మర్దం అధికంగా ఉండడంవల్ల తండ్రీ కూతుళ్ళు ఇద్దరూ ఒకే కంపార్టుమెంటులో కూర్చున్నారు.

రైలు కదిలింది. తన కూతురికి సంబంధం స్థిరపడుతుందనే ఆశ తండ్రిలోనూ, తల్లి మరణావస్థలో పలికిన ఏవో అర్థరహితమైనమాటలవల్ల తాను నిర్ణయించుకున్న వరుణ్ణి స్వీకరించి కుటుంబం నెత్తిమీదినించి దిగిపోతాను గదా అనే సంతోషం కూతురులోనూ రైలు వేగంకంటే అధికంగా పరవళ్ళు త్రొక్కసాగినై.

కృష్ణానది మీదుగా వేసిన పొడవైన వంతెనను సమీపించింది రైలు. తండ్రి దగ్గర కూర్చున్నలక్ష్మి లేచి, మెల్లిగా కంపార్టుమెంటు ద్వారంవైపు నడిచింది. తండ్రి 'ఎక్కడికమ్మా?' అని ప్రశ్నిస్తే ఒంటికని చేత్తో సంజ్ఞచేసింది. క్రిక్కిరిసి నిలబడివున్న జనాన్ని తొలగించి ద్వారాన్ని సమీపించి నదికేసి అదోమాదిరిగా చూస్తూ నిలుచుంది. పారుతూన్న నదిలో రేగిన ధ్వని సంగీతంలా ఆహ్వానిస్తోంది. ఆమెలో ఏదో ఆవేశం ఉప్పొంగింది. కోపమో, మరేమోగాని ఆమె కళ్ళుమాత్రం చింతనిప్పులయిపోయినై. రైలు మధ్యవంతెన మీద జవ్వాడుతూ, కృష్ణా తరంగిణిలోంచి ఉత్పన్నమైన సంగీతానికి లయ కలుపుతూవుంది. అప్పుడే సమాజంలో తనకు చుట్టూరా తగుల్కొన్న బంధనాల్ని త్రెంచుతూ ఒక్కసారిగా కృష్ణవేణిలోకి దూకింది లక్ష్మి. సమాజం చెంపపైని ఒక పెట్టు పెట్టినట్లుగా సంతోషించిందామె. తండ్రి నెత్తిపైని బరువు తొలగిపోతుంది గదా అని స్థిమిత పడిందామె మనస్సు.

కృష్ణవేణీ తరంగిణి లక్ష్మిని కౌగలించుకుని తన తనయను మృత్యువుతో లక్ష్మిని జతపరచింది. నిజంగానే కృష్ణవేణి దయామయి !

(నా మిత్రుడు 'నిసార్ మహ్మా' సూచనకు రూపకల్పన)



కవిత :

ఆషాఢస్య ప్రథమదివసే....

— శ్రీ వేముగంటి నరసింహాచార్యులు

కాళిదాసు, కావ్య కళా
ఖండమ్మున వందించిన
ఆషాఢ ప్రథమ దివస
మవతరించె కవితవోలె

నీలివన్నె తోడ దిగం
తాలకా ముసిరిన మొయిళ్లు
గగనలక్ష్మి కను గొనలకా
కాటుక రేకలు దిద్దెను

చిత్రవర్ణ యుతమౌ పిం
చెము విప్పిన నెమిలిరేడు
నృత్యముతో ప్రియురాలికి
నీరాజన మాచరించె

వర్షా ప్రేమాలింగన
హర్షితమై నవమాలిక
చిగురు పెదవిపై మొగ్గల
నగవుమొలక లొలకబోసె

గ్రీష్మరుణ చరణాహతి
శైలనమున మూగవడిన
కన్నెవాగుగొంతు పైడి
కిన్నెరయై రవళించెను

రసరసార్ద్రి మానసమై
వసుధాజననీమతల్లి
ప్రకృతి శూన్య పాత్రికలో
పచ్చలబిచ్చము వెట్టెను

చీకటిరేకులు విరిసిన
ఆకాశపు టంగణమున
వెలుగు బావుటాలెత్తుక
విహరించెను శంపాలత

పొలముల భాగ్యము దిద్దే
హలరేఖలు సంతరించు
రైతుకనులలో ఆశా
జ్యోతులు మిలమిలాడెను

తలిరుటాకుపై నిలిచిన
తొలివర్షపు నీటికణము
కవి ఊహాతోరణమున
నవమౌక్తికమై వెలసెను

ఆషాఢ ప్రథమ దివస
మవతరించె కవితవోలె.



ఏకాంక నాటిక :

జ్యోత్స్నా పరిధి

— శ్రీ 'సుప్రసన్న'

.... పాత్రలు ....

రురుడు - ప్రమద్వర - జ్యోత్స్నామూర్తి

.... కాలము ....

శరత్కాలమందలి రెండు రాత్రులు

(తెరలో)

ఆ పరుగిడు గాలి పిల్లలానందము పొంగ జేసె
ఈ వెన్నెల ముసుగులలో ఏభావమొ పులకరించె
గిలిగింతలు ఎదవలోన నవరాగము పలికించెను
గాలిపాట పాటలు విని వేల హాసములు విచ్చెను
కమ్మపాట విన్న మనసుగా వెన్నెల తళతళమని
చెమ్మగిలిన గొంతుకలా చిరుగాలులు గలగలమని

(పాట సాగుతూవుండగా రురుడు ప్రవేశిస్తాడు)

రురుడు : ప్రమా....ప్రమా ! (వెదుకుతూంటాడు.)

ప్రమద్వర : (ప్రవేశిస్తూ) ఏమయ్యా ! రురుమహారాజా ! ఏం మునిగిపోయిందని అలా అరుస్తున్నావు.

రురుడు : మా అమ్మా, నాన్నా వచ్చారు. నా చదువయి పోయిందిగా; నేను రేపో, ఎల్లుండో వెళ్ళిపోతాను.

ప్రమద్వర : ఓహో ! అలాగా ! ప్రమతి మహాముని మన ఆశ్రమానికి విచ్చేసి నారన్నమాట. అయినా నీవు పోయేంచేస్తావు. ఇక్కడే ఉండరాదా ? సరదాగా కాలం వెళ్ళిపోతుంది.

రురుడు : అది నిజమే, కాని నేను మళ్ళాపోయి, నేను చదువుకోవాలేమో !

ప్రమద్వర : ఇంకా ఏం చదువుతావ్. వ్యాకరణం, తర్కం పూర్తి అయిందిగా? వేదాలూ, ఉపనిషత్తులూ వల్లించావుకాదా ? ఇంకేముంది.

రురుడు : ఇంకా ఏదో ఉంది. అది నీలో నాలో ఉంది. మనిద్దరమే కాక సర్వ ప్రపంచంలోనూ ఉంది. మొన్న మహర్షులు స్థూలకేశులు ఏదో చెబుతూ దాన్నిగూర్చి వేదాంతశాస్త్రం చదవాలన్నారు. దాన్ని చదువుతాను.

ప్రమద్వర : అవును, కాటోలు. కాని నీవు పోతే నాకు సరదా ఎలా?

రురుడు : ఎలాగేమిటి? ఎవరో విశ్వావసుడూ మేనకా కనికరం లేకుండా పసిబిడ్డను వదిలిపోతే పసిబిడ్డ ఏడుపు తన కారుణ్యాన్ని మేలు కొల్పితే హృదయంకరిగి నిన్ను తెచ్చి ఈ గురుకులం ప్రత్యేకంగా శ్రద్ధవహించి నిన్ను పెంచిన స్థూలకేశులవా రుండనే ఉన్నారు. లేక ఇవాళ పదహారేళ్ళ దానివి ఎలా అయినావు.

ప్రమద్వర : ఆ మహాకరుణాసిధి పేరు చెప్పితేనే గాలిలో మెత్తదనాలు, సూర్యుని కిరణాలలో చల్లదనాలు, ఆకాశంలో క్షీర సాగరాలు విరుస్తవి. కాని రురూ! నిజంగా చెపుతాను. నీవు వచ్చేవరకూ నేను పుట్టలేదేమో ననిపిస్తుంది. ఈ ఆరేళ్ళలోనూ నీ పవిత్ర సాన్నిహిత్యంలో నేను నేనుగా మలచబడ్డానేమో! నీవు పోతే మళ్ళా నాలోని ప్రమద్వరాత్వంపోయి సామాన్యత్వం వస్తుందేమో నని భయం.

రురుడు : నీవు సామాన్య వెలా అవుతావు. నా తల్లి ఘృతాచి ఎట్లాఉంటుందో నాకు తెలీనుకాని నిన్నుచూచినప్పణ్ణించీ నాకు మనసులో, బుద్ధిలో, ఆత్మలోఉంది. నీవే నిజానికీ ఆరేళ్ళలో నాకు గురుత్వం వహించావు. నీలో నాతల్లిని తలచినప్పటికంటె విలక్షణమూర్తిని నేను దర్శిస్తూంటాను. అది నా జీవితం నిండా నిరంతరం మార్గదర్శకం అవుతుందనుకుంటా.

ప్రమద్వర : నీవుమాత్రం వెళ్ళిపోతున్నావు. నీకు చీమకుట్టినట్టుగాకూడాలేదు. నన్ను మాత్రం మోడునుగాచేసి, నీవు పాటలు రచించి ఎవరితో పాడించి, విని ఆనందిస్తావో? ఎవరు పాడుతూండగా వారిగొంతుకల్లో గాంధర్వవేదం సజీవంగా ఉందని ఆనందిస్తావో?

రురుడు : ప్రమా! నాకు బాధగానే వుంది. ఆ విషయం నీతో మాట్లాడుతూవుంటే తెలిసింది. ఇవాళ ఎంతగా వెన్నెలకాసింది. ఈ శరత్కాల నిశీథంలో మనం ఇదివరలో ఎన్నిపాటలు పాడినామో? ఎన్ని నవరాగాలను మన గొంతుకల్లో మధురిమాపూర్ణముల చేసినామో? ఎన్ని అపూర్వనాదములు హృదయ వేణువులచే మ్రోయించినామో?

ప్రమద్వర : నీవు తేనెల్లాంటి పాటలను రచిస్తూవుంటే నేను వెన్నెల్లో వెన్నెల్లాగా రాగాలవి మలుస్తూ, పాడుతూవుంటే, ఎన్నిసార్లు ఆనందదేవతలు తాండవించలేదు? ఎన్ని సౌందర్యలహరులలో మనము ఓలలాడలేదు?

రురుడు : నాకు ఇప్పుడోపాట గొంతుకలోనుండి వెలువడుతోంది.

ఒక్క శరద్రాత్రి నాకు
ఒక్క శరద్రాత్రి చాలు
ఆ రాతిరి అంచరెక్కలా రోదసినిండా
జారిపోవు మేలిముసుగు లా రమ్యత పండా
అంటించిన కర్పూరంలాంటి జోత్స్నికా కీలలు
వాసక సజ్జిక కన్నుల లానహాసనీరధాలు
అప్సరోంగనల నేత్రాల్లా మెరిసే తారావళి
కిన్నరాంగనల చక్కిలిగిలిలా విరిసే లేచలి
అమలజ్యోత్స్నాబ్ధితరగలా నవ్విన కైరవమ్ము
అమ్మ తాల్పు వెన్నెలగనిలా మత్ప్రియదర్శనమ్ము
ఒక్క శరద్రాత్రి నాకు
ఒక్క శరద్రాత్రి చాలు.

ప్రమద్వర : ఒక్కరాత్రి చాలా ?

రురుడు : ఏమో ?

(తెరపడుతుంది.)

* * *

రురుడు : ఆహా ! ఏమి ప్రమద్వర సౌందర్యము. వెన్నెలలో వెలుగులదేవిలా వెలిగిపోయేదేవి. ఈ వెన్నెలలో వెన్నెలఅయి ఆమెఉన్నా లేనట్టుగా భావిస్తున్నదా; అమృతోద్భవమైన మాయమ్మ ఘృతాచికన్న ఆమె సౌందర్యవతి. రేపే తనను నా కిచ్చి పెళ్ళిచేస్తా నన్నప్పుడు మహర్షి స్థూలకేశుల ప్రక్కనుండి లజ్జాహేలాభిరామ నా ప్రమద్వర కదలిన కదలిక మళ్ళీ ఈ తెలిమబ్బులు వెన్నెలలో కలవడంవల్ల గుర్తుకొస్తున్నది.

ఆమె ముంగురుల కదలికలో, మూగచూపుల్లో స్నిగ్ధకపోలాలపై సిగ్గులు దొంతరలు దొంతరలుగా విచ్చుకొని నా హృదయంలో ఆటలాడినై. నా ఉత్తరీయాన్ని రేపు ఆమె కొంగుతో కలిపివేసినప్పుడు ఇద్దరమూ అరుంధతీ వశిష్ఠులను దర్శించేప్పుడు ఆమె శరీరం ఎలా పులకరిస్తుందో ? నా హృదయం ఎలా ఆనందంలో మునకలు వేస్తుందో ? నా ప్రమద్వర రేపు నా ప్రమద అవుతుంది. నా ప్రమద మేనకాదేవి అపత్యము. కాని ఆమె

అపాంగాల్లో సహస్రాప్సరలు జన్మిస్తారు. గంధర్వరాజు విశ్వావసుని దుహిత ప్రమద్వరకంఠంలో కచ్ఛపీవీణ కలనాదం చేస్తుంది.

(దూరంగా) ఈ మధుయామిని సౌందర్యమ్ముల
నీ వెన్నెల రేడెంత నిలుపునో ?
ఈ సుమలతికల సౌకుమార్యముల
నీ తరుబాహువు లెట్లు తాల్చునో ?

(పాట విని) అహో ! నా ప్రమద్వరగానం. ఈ గానంలో, ఈ విశాలాకాశంలో నా పాటలు సుస్థిరములౌతున్నవి. ఈ నాదమయలోకంలో నా పాటలు చిరము లవుతున్నవి. ఆమె ఇచే వస్తున్నది.

ప్రమద్వర : (ప్రవేశించి)
ఏల ఈ సుమపరిమళమ్ముల
నీ మధురభావోల్బణమ్ములు
ఏల భావావిష్కృతులలో
నీరసాభిముఖప్రవృత్తులు
ఏలరో రసవీచికలలో
నీ మహానందాప్రిభావము.

రురుడు : అహో ! ఆలస్యంగా వచ్చినా ఈ వెన్నెల పులకరించే అమృతంలాంటి పాటపాడినావు. ఈ వెన్నెలలో నీవు గానామృతాన్ని పంచిపెట్టే మోహినీ దేవిలా ఉన్నావు. ఈ పూవులు, వాసనలు, గాలులు, తరువులు, సరస్సులు, కలువలు నీ వల్ల దివ్యత్వాన్ని పొందినవి. ఎన్ని శరత్తులలా నీ పాటలతో దొర్లిపోయినవి. ప్రమా ! ఏమంటావు.

ప్రమద్వర : అద్దా ! నీవు కవి ప్రభువువు.

రురుడు : నే నేమిచేసినాను. నేను అనుభవముచే తెలిసికొన్న విషయమును బట్టబయలు చేసినాను.

ప్రమద్వర : అందుకే కవితా ప్రభుత్వము.

రురుడు : ఈ మధుర భావోల్బణమున కాలంబనమయిన నీదికదా ప్రభుత.

ప్రమద్వర : కవిత ఆలంబనమందుకాదు; అనుభూతియందు ఉండుట.

రురుడు : ఏమో ప్రమా ! నిన్నుగూర్చి ఊహించుటచేతనే ఈ వెన్నెల లింతప్రకాశమానములయినవేమో. ఈ జగత్తు జ్యోత్స్నా స్నాతయై చిలుకబడే కవ్వంలా ఉంది. దీనిలో నీవు వెన్నలలా విహరిస్తున్నావు.

ప్రమద్వర : ప్రభూ ! నీ భావన ముందు నే నెక్కడ ? ఈ సాధారణస్త్రీని అమృత మయంగా చేసింది నీవుకదా ! మన జీవితం రేపు ముడిపడుతోంది. మన దాంపత్యం జగదాదర్శం అవుతుంది.

రురుడు : నా ఆనందాన్ని ఏమని చెప్పాలి ? అవధుల లేనిదే ఆత్మైకవేద్యమైనదీ, పురాననుభూతమయినదీను. సరే ఒక పాట పాడు.

ప్రమద్వర : నిన్ను చూస్తున్నంతసేపూ నా కేవో పాట పాడా లనిపిస్తుంది. నాలో ఏవో అవ్యక్తస్వరాలు సంచడిచేస్తూనే ఉంటవి ఇలాంటి ఏ మధుర జ్యోత్స్న లోనోగాని వాటికి శబ్దత్వం సిద్ధించదు. కాని ఏపాట పాడినా ఇంకా ఆ స్వరాలు పూర్తిగా శబ్దత్వాన్ని పొందలేదేమోనన్న ఊహ. ఐనా స్మృత మయినప్పు డా పాట ఆ సమయంలోని అనుభూతిని కలిగిస్తుంది.

నీ కన్నులు పాలసంద్రములు, నీ కన్నులు బాలచంద్రములు
నా కన్నులు యమునా జలములు, నా కన్నులు కైరవ దళములు
నీ చూపులు హిమ శిఖరమ్ములు, నీ చూపులు వలాహకమ్ములు
నా చూపులు వెన్నెల వెల్లులు, నా చూపులు శంపావల్లులు.

రురుడు : ప్రమా ! చూడు, నీపాట వింటూ ఆ పాము ఎలా పడగవిప్పి నాట్యమాడు తుందో (*అంటూండగా ప్రమద్వర పాట ఆపడంలో, పాము ఆమెను కాటే స్తుంది ఆమె "పాము, పాము" అంటూ పడిపోతుంది.*)

రురుడు : (*ఆదరతలో*) ప్రమా : ఏమయింది, పాముకుట్టిందా ? పాటపాడుతూన్న నీకు పాము కుట్టిందా ?

ప్రమద్వర : రురూ ! అమ్మో.... విషం శరీరం అంతా ఎక్కుతోందే.... అమ్మా ! ....అలా ఏడుస్తున్నావేం (*చేతుల్తో కన్నీళ్ళు తుడిచి*) బాగున్నాను. రురూ ! పోయి నాన్నగారితో చెప్పు.

రురుడు : ప్రమద్వరా ! బాధపడే నిన్ను వదలి ఎలా పోవడం, చెప్పు.

ప్రమద్వర : నే నేమయితాను. తొందరగా వెళ్ళరా.... ఆ.... ఊ (*బాధపడుతుంటే రురుడు పోబోతాడు*) ఇదిగో, రురూ ! (*రురుడు తిరిగివస్తాడు*) నన్ను మరచి పోకు. వెళ్తున్నా (*అని చనిపోతుంది*).

రురుడు : ప్రమా ! ప్రమద్వరా ! మరణించావా ? నీవు. నిజంగా కళ్ళుమూసు కున్నావా ? పలకవేం ప్రమా !.... నా మాటలు వినిపించడంలేదా ? లేదా నాపై అలిగినావా ?

నీవు నిజంగా మరణించినావు. కాని ఇదిచూచికూడా నా ప్రాణాలు నిలచే ఉన్నవి. రేపటినుండి ఎవతె నా రొమ్ముమీద నిద్రిస్తుం దనుకున్నానో, ఏ పూవు వాసనలు నా ఆత్మను సురభిళంచేస్తాయని తలచినానో, ఏ చంద్రరేఖ వెన్నెలలు నా చంద్రకాంత శైలాన్ని శిల్పమందిరంగా తీరుస్తా యను కున్నానో, ఆమె నిజంగా ఇప్పుడు లేదు.

ఇప్పు డిక్కడ ఉన్నది ఆమె శరీరం. గడియకుపూర్వం ఈ గొంతు లోని రాగాలు రోదసిని పులకింపజేసినయ్. ఈ చేతుల మృదుచాలనాన్ని లతలు కదలికలని దిద్దుకొన్నయ్. ఈ చేలాంచలం కదలికల్లోంచి వెన్నెల విరియడం నేర్చుకుంది. ఈమె నాకు లేకుండా ఈ భుజంగ మిప్పుడు నా కన్యాయం చేసింది.

ఎవడు నీవు ? నా ఆశాపతాకమును త్రెంచినాడు. నా జీవనరథమును విరిచినాడు. నా మన స్సారథిని తూల్చినాడు. నాలోనుండి నన్నే వేరుచేసి నాడు. ఎవడు వీడు ?

నాకు వెన్నెలలు కనిపించడంలేదు. చంద్రుడు కనిపించడంలేదు. నక్ష త్రాలు కనిపించడంలేదు. నా కేమీ వినిపించడంలేదు. నాకు వాసనలు రావ డంలేదు. నాకు గాలి తగలడంలేదు. వెలుగు తోచడంలేదు. ఆ ప్రియు రాలే కనిపిస్తున్నది. నా రాజ్యమునకు అధినేత్రి ఆమె గానం వినిపిస్తున్నది.

నే నింకా బ్రతికేఉన్నాను. నా ప్రియురాలు ఏ మే పుణ్యలోకాలకు పోయిందో ? నా కామెతో సాహచర్యం చేసే భాగ్యం ఎలాఉంటుంది ? నే నెక్కడ ? సంగీత సౌందర్య సరస్వతి మత్ప్రమద్వర ఎక్కడ ? ఆమె రస స్వరూపము. ఆమె కారాధన చేసేభాగ్యం సామాన్యులకు లభిస్తుందా ?

ఓహో ! ధర్మరాజా ! దేవతలారా ! మీ రిట్లే దాని ప్రాణములను తీసుకు పోయినా నేను ప్రమద్వరను విడిచిపెట్టను. ఇలాగే కల్పాంతందాకా ఆమె తోనే ఉంటాను. ఇలాగే ఆమె శరీరాన్నిచూస్తూ, ఆ స్మృతులను మననం చేసుకుంటూ, ఆ సంగీతాన్ని ఆలపించుకుంటూ, ఆమెను ఆరాధిస్తాను.

నా కెందు కీ ప్రాణపిపాస ? నేనూ వస్తాను ప్రమా ! నీతో నేనూ తప్పక వస్తాను. ఇప్పుడే వస్తున్నా.

వీ డెవడు ? నాగరూపంలోవచ్చి నా సతి ప్రాణాలను కబళించినాడు. నా ధర్మపత్ని రక్తంలో విషంక్రక్కి ప్రాణాలు లాగినాడు. ఈ విషాన్ని పీల్చించి పోయిన ప్రాణాన్ని తెచ్చేవాళ్ళు లేరా! ఓహో! దివ్యులారా! నా కోరిక తీర్చ

లేరా ? మీకు నూరు యజ్ఞములుచేసి సంతృప్తులను చేస్తాను. ఓ ఉషోదేవీ ! నిన్ను అధ్యయనంచేత తృప్తను చేస్తాను. ఓ మేఘవాహనుడా! నీకొరకై మూడులోకాల్ని జయించి నీకు కట్టబెడతా. త్రికాల ధర్మసూక్ష్మ రహస్య వేత్తృతాఖను లయిన మహాత్ములారా! నా ప్రమద్వరను రక్షించండి. మీకు నా అధ్యయన తపఃఫలాలని ధారపోస్తాను. ఎవరయినను నా ఆర్తిని రక్షించ గలవా రున్నట్లయితే వాళ్ళ కేవి కావాలంటే అది ఇస్తాను.

ఎవ్వరు వినేవాళ్ళే లేరా ? అవును. ఎవరి కీగొడవ ? నా తల్లి అమృతములోనుండి పుట్టినది. తల్లీ! ఘృతాచీ! నీకుకూడా దయలేదా ? అమ్మా నీ కడుపు ఎలా దుఃఖిస్తున్నాదో ? నీవుకూడా గమనించవా ?

నేను యిలా దుఃఖిస్తూవుంటే ఎవరూ వినేట్టులేదే ! నేను నా ప్రమ శరీరాన్ని ధరించి భూలోకమంతా విక్రమిస్తాను. నా మహాశ్శక్తిచేత కని పించిన ప్రాణినల్లా సంహరిస్తాను. ప్రళయకాలంలోవలె తుద . కా పీనుగల వెంట మీద నా భార్య, నా ప్రాణదీపిక, నా కన్నులవెలుగు, ప్రమద్వర శరీరం మీద ప్రళయతాండవం చేస్తాను. ఎవ రాపుతారు ?

(ఇంతలో ఒక జ్యోత్స్నామూర్తి ఆకాశంనుండి అవతరిస్తుంది.)

ఓహో ! ఎవ రీ తేజస్సు. అమృతం అవతరిస్తున్నట్టు తోస్తుందే? దేవీ! ఎవరవు నీవు? నా ప్రమకు ప్రాణదానం చేయడానికే వచ్చావా ! నీ పాదాల దగ్గిర జన్మజన్మాలు దాస్యం చేస్తాను.

జ్యోత్స్నామూర్తి : ఋషీ ! నీవుకూడా ఇలామాట్లాడితే నే నేంచెప్పను? జ్ఞానధను లయిన పితరుల తేజస్సు దాల్చి, కర్మ పూర్తిచేసుకొని మరణించిన ప్రమద్వర కోసం నీ విలా దుఃఖిస్తే, ఎలాచెప్పు ?

రురుడు : అంటే ?....నా ప్రమద్వర నాకు లభింపదా ? ఐతే నీ వెందుకు వచ్చినట్టు? కాకుంటే నీవే మోసంచేసి అతివిశ్వసౌందర్యమూర్తి, నా ప్రేయసిని అప హరించినావా ? చెప్పు : లేకుంటే నిమిషంలో భస్మం చౌతావు.

జ్యోత్స్నామూర్తి : తపోధనా ! అంత ఆగ్రహ మెందుకు ? ఈ శరీరములు శాశ్వత ములా ? జీవి కర్మానుభవం తీరిన తరువాత ఎక్కడికో పోతుంది. నీవామె శరీరమును ప్రేమించినావుకదా. ఆమె దాన్ని వదలింది. ఇప్పు డాశరీరంతో నీ కేమిటి ?

రురుడు : ఏమంటావు ? ఇంతకాలంనుండి నే నామె శరీరాన్నే ప్రేమించానా ? కాదు, కాదు. ఆమె కన్నులను, కన్నులలోనుండి తొంగిచూచే మనస్సును,

మనస్సులో నదించే స్వరాలను, స్వరాల్లో పొంగే అమృతాన్ని, అమృతమయ మయిన సత్యాన్ని, సౌందర్యాన్ని.

జ్యోత్స్నామూర్తి: నీకింకా ఆయుష్యం ఉండేనే ఉందికదా ?

రురుడు: నాకీ ఆయుష్యంతో సంబంధంలేదు. నేను నా ప్రమతోనే వెళతాను. లేదా ఆయుష్యాన్ని ఇస్తాను ప్రమకే, ఆమె మళ్ళా జీవించేట్టయితే.

జ్యోత్స్నామూర్తి: ఐతే అలాచేయి. నీ ఆయుష్యంలో అర్ధభాగం ఇచ్చేట్టయితే ప్రమద్వర జీవిస్తుంది.

రురుడు: ఔను, అలానేచేయి. నీ అపారకృపకు జన్మజన్మాలూ కృతజ్ఞుణ్ణి. ఆ(పోతున్నావా ?

(జ్యోత్స్నామూర్తి క్రమంగా ఆకాశంలోకిపోయి మాయమవుతుంది)

(ప్రమద్వర లేచి అటూ ఇటూ చూస్తూ)

ప్రమద్వర: రురూ ! ఏమి ఇలా ఆకాశంవేపు చూస్తున్నావు ?

రురుడు: అహో ! లేనావా ? నిజంగా ఈ వెన్నెలరాణి ఎంతకరుణామూర్తి! ఎవరో నా మొఱ విని వచ్చింది. తన్ను గురించైనా చెప్పలేదు.

ప్రమద్వర: ఏమి స్వామీ అలా మాట్లాడుతున్నారు. నీతో నేను పాటపాడుతూండ గానే ఎవరో నన్ను లాక్కుపోయి ఎన్నోఅందమయిన లోకాల్లోత్రిప్పారు. కాని నీవు ఎందుకో ఏడుస్తూ వున్నావు. నేను పరుగెత్తుకువచ్చాను. మా అమ్మకూడా కనిపించింది.

రురుడు: అద్బే నేను ఏడ్చానా ? ఏదో నీ పాటనుగూర్చి ఆలోచిస్తున్నా.

ప్రమద్వర: ఆపాట పూర్తిగా పాడొద్దూ.

నీ కన్నులు పాలసంద్రములు, నీ కన్నులు బాల చంద్రములు
నా కన్నులు యమునా జలములు, నా కన్నులు కైరవదళములు
నీ చూపులు హిమశిఖరమ్ములు, నీ చూపులు వలాహకమ్ములు
నా చూపులు వెన్నెల వెల్లులు, నా చూపులు చంపావల్లులు
నీ నవ్వులు సోమరసమ్ములు, నీ నవ్వులు శ్రీమధురమ్ములు
నా నవ్వులు రసితాధరములు, నా నవ్వులు పాంచజన్యములు
నీ వెవ్వరు భువనధనుర్గుణ, మీ వెవ్వరు మదనస్వామివి
నే నెవతెను తద్గుణగళివి, నే నెవతెను జ్యోత్స్నా పరిధిని.

[పాట పూర్తి అవుతుండగనే తెర పడుతుంది]

కవిత :

స్వేచ్ఛ

శ్రీ కె. వి. రమణారెడ్డి

వర్షించు అశ్రుపులు
  కూడ జీవాస్రములు :
లేకున్న యీ కక్ష
  అందు మొలవదు స్వేచ్ఛ !

శాసించు ఏలికలు,
  ఈసులను కీలికలు ;
లేకున్న యీ కక్ష
  అందు పుట్టదు స్వేచ్ఛ !

అతుకు మాసుల మనసు,
  నేస్తమే మన దినుసు,
లేకున్న యీ కక్ష
  అందు లేవదు స్వేచ్ఛ !

ఊర్ధ్వముఖమై హృదయ
  నాళములలో పుదయ
చైత్రమై చిత్రమౌ
  ఫలితములు చేకూరు !

అశ్రువులు అస్రములు
  రంగరిన నీరములు
మనుషులను నులివేరు
  రంధ్రములలో చేరు.

దివ్యసందేశమై
  యీసుపాచిని కడిగి
సామ్యప్రకాశమై
  కల్పవృక్షము స్వేచ్ఛ !

నిగ్గు పూవులు విరిసి
  అగ్గిపూవలు తొడిగి
శాఖోపశాఖలను
  మార్మ్రోగు బాకాలు !



వ్యాసము :

కవి - కల్పన

— శ్రీ వేటూరి ఆనందమూర్తి

"కవనీయం కావ్య"మ్మనినాఁడు లోచనకారుఁడు. కాని యా కావ్యము నల్లెడి కవి యెవ రని ప్రశ్న. "కవి ర్మనీషీ పరిభూః స్వయంభూః" అని వైదిక మంత్రము చెప్పుచున్నది. ఋగ్వేద మంత్రములలోనే మరియొకచోట "కవిం కవీనామ్" అని కలదు. ఆ మంత్ర మిది:

గణానాం త్వా గణపతిం హవామహే
కవిం కవీనా ముపమశ్రవస్తమం

ఇత్యాది. అనగా వీని తాత్పర్యము కవి సాక్షాత్పరబ్రహ్మ మని అతఁడు సృష్టికర్త. పరమేశ్వ రుఁడు తన దివ్యశక్తిచేత జగత్తును సృష్టించునట్లే, కవీశ్వరుఁడు కూడ తన కవితాశక్తిచేత కావ్య ప్రపంచమును సృష్టించునన్న మాట. అంతేకాక యాతఁడు స్వర్గములోని దివ్యస్వరూ పములను కూడ తన దివ్యకవితా శక్తిచేత కావ్య ప్రపంచమున వెల్లడింపఁగలఁడు. తత్కారణముననే "కవిః కవిత్వాది విరూపం అసృజత్" అన్నారు పెద్దలు. అట్లు దివ్యలోకములను సృష్టింపఁగల కవి సృష్టికర్తయై, దీక్షబూని యా సృష్టి యజ్ఞమును సక్రమముగా కొనసాగించుచు, నందు తాను గుర్తించిన సత్యమును, పరమార్థమును వెల్లడించుచు జగత్తునకు శ్రేయస్సును గూర్చుచుండును. కావున కవి స్రష్ట.

కవి స్రష్ట యనుటలోనే ద్రష్టయని కూడ భావ మంతర్భూతమై యున్నది. ప్రతిభా వంతుఁడైన యాతఁడు ప్రకృతిని సూక్ష్మముగ పరికింపఁ గలఁడు. ఉదాత్తముగ భావింపఁ గలఁడు. చమత్కారముగ వర్ణింపఁ గలడు. అతనికి దర్శన వర్ణనాత్మక శక్తు లపారముగ నుండును. కావుననే "లోకోత్తర వర్ణనా నిపుణః కవిః" అనినాడు మమ్మటుఁడు— ఈ లోకోత్తర వర్ణనా నిపుణత్వము ప్రతిభా లభ్యము ప్రతిభ దేవతానుగ్రహ సంపాద్యము. దేవతానుగ్రహము తపస్సంపాద్యము. తపస్సు ఋషికర్మ. కావుననే "నానృషిః కురుతే కావ్య"మ్మనినారు పెద్దలు. దీనినిబట్టి కవి కావ్యమును చెప్పుటకు బూర్వము ఋషి కావలె నన్న విషయము తెలియఁదగును.

ఇట్లు ఋషీశ్వరుడైన కవీశ్వరుఁడు చెప్పిన కావ్యమున ప్రదర్శిత మగునది ప్రధాన ముగా ప్రకృతియొక్క తత్త్వమే; కాని యందు ప్రతిబింబిత మగునది కవియొక్క యాత్మ. ఇట్లీ కవ్యాత్మ ప్రకృతి తత్త్వముతో మేళవించి ప్రవ్యక్తమగు రీతినే కవితాభావన యనవచ్చును. ఈ భావమునే హెర్బ్రీ రీడ్ అను పాశ్చాత్య విమర్శకుఁ డిట్లనెను: "As passing through a crystal beams of white-light are decomposed into colours of the rainbow, so also while traversing the soul of the poet colourless rays of truth are transformed into brightly tinted poetry." కనుక "భావన" లేవిదే కవిత లేదనవచ్చును. అనఁగా సత్క విత్వమునకు సరియయిన భావన యవసరమన్నమాట.

ఈ విషయమును కళాపూర్ణోదయకారుఁడు కథాప్రారంభమునందే సూచించినాడు. విమానముమీద ద్వారకానగరమున కేతెంచుచున్న నారద మణికంధరులు సమీపమందలి యుద్యానవనమున నుయ్యాలలూగుచున్న వనితలను చూతురు. ఆ చందమును దర్శించిన కవికుమారుఁడు మణికంధరుఁ డిట్లనినాడు:

"తమిఁబూఁదీఁగల దూఁగుటుయ్యేలలఁ బంతాలాడుచుం దూఁగు నా
కొమరుం బ్రాయపు గబ్బిగుబ్బెతలయంభ్రముల్ చక్కఁగాఁ జాఁగి మిం
టి మొగింబై చనుదెంచు తీవి గనుఁగొంచే దివ్యమౌనీంద్ర నా
కమృగీనేత్రలమీఁదఁ గయ్యములకుం గాల్త్రాఁచు లా గొప్పెడున్"

అని: అచ్చట ప్రకృతిలో జరుగుచున్న ఒకానొక చైతన్యమును గుర్తించి కవికుమారుఁడైన మణికంధరుఁడట్లూహించినాడు. అది చక్కని భావన. దానికి నారదుడు మెచ్చి యిట్లనినాడు:

"బళిరా! సత్కవివౌదు సిక్కము తగ న్భావించి నీవన్న యా
యెలప్రాయంపు మిటారికత్తెల బెడం గే నెందునుం గాన వా
రల దోలాచలనోచ్చలచ్చరణముల్ త్రైవిష్టపస్త్రీల నా
దలఁ దన్నం జనునట్లు మించె ననినం దప్పేమి యొప్పేయగున్."

ఈతఁడాచార్యుఁడు కావున శిష్యునికన్న నధికముగనే భావింపఁగల్గినాడు. కవిత్వమున నెంత భావన యున్న నంత గొప్ప! సామాన్యముగ కవి సృష్టిలోని చైతన్యమును గుర్తించి, దానిని చక్కఁగా భావించి, చమత్కారముగ వర్ణించుటకు యత్నించును. అదియే చక్కని కవిత్వముగ రూపొందుచుండును. కావున కవిత్వమున కాలంబనమగు పదార్థములు సృష్టిలో రెండన వచ్చును. అందొకడు స్రష్టయు, ద్రష్టయు నగు కవి. రెండవది: చైతన్యవంతమగు ప్రకృతి. కావుననే కావ్య స్వరూపము కూడ కవిని బట్టియు, ప్రకృతిని బట్టియు రెండు విధములుగ రూపొందుచుండు ననవచ్చును. ప్రకృతి నాలంబనముగ తీసికొని కవ్యాత్మయే ప్రధానముగ ప్రవ్యక్తమగు భావనను 'ఆత్మభావన'యనియు; కవి నాలంబనముగాతీసికొని ప్రకృతి తత్త్వమే ప్రధానముగ ప్రపంచితమగు భావనను 'ప్రకృతిభావన' యనియు రెండు విధములుగ చెప్ప వచ్చును. (దీనినే ఆంగ్లమున Subjective creation; Objective creation అనుచుందురు.) జీవితమునందు వలెనే, సాహిత్య పరిణామమునందు కూడ తొలికాలమున చాలవఱకు భావన ప్రకృతిగత మగుచునే సాగినది. తరువాత తరువాత నాత్మగత మయినది.

ఇందు మొదటిది 'ప్రకృతి భావన.' కవి లేనిదే మన కసలు ప్రకృతి యొక్క యాంతర్యమే తెలియరా దనుమాట వాస్తవమే. కాని ప్రకృతి లేనిదే కవి భావింపజాలడు. అతఁడు మూగవోవును. కావున ప్రకృతి చాల ముఖ్యమైనది. ఈ ప్రకృతిని కవి సూక్ష్మముగ దర్శించి దాని బహిస్తత్త్వమును, అంతరతత్త్వమును బాగుగ మననముచేసి, చమత్కారముగ వర్ణించుటకు యత్నించును. అప్పుడాతఁ డున్నదాని నున్నట్లును, చూచినదానిని చూచినట్లును చిత్రింపవచ్చును; లేదా పెంపు చేకూర్చి సొగసుగను చిత్రింపవచ్చును. ఇందు తొలిరచన స్వభావోక్తి (Reality) అనిపించుకొనును; మలి రచన మధురోక్తి (beautified reality) లేదా వక్రోక్తి

యనిపించుకొనును. అనఁగా నొకటి ప్రకృతి సహజమైన వర్ణన— మఱియొకటి అలంకారిక వర్ణన: వీని కుదాహరణము లిచ్చుచున్నాను.

"అటఁగాంచెన్ గరిణీవిభుండు నవఫుల్లాంభోజకల్హారముం
బటదిందీవర వారముం గమఠమీనగ్రాహ దుర్వారముం
బట హింతాల రసాల సాల సుమనోవల్లీకుటీతీరముం
జటులోద్ధూత మరాళ చక్ర బక సంచారంబుఁ గాసారముం."

(భాగవతము - గజేంద్ర)

ఇచట కవి కంటికిఁ గట్టునట్లు కాసారవర్ణనము గావించినాడు. పరికింప నిది ప్రకృతి కొక యథార్థమయిన స్థిరచిత్రముగ భాసించును.

అట్లే ఆంధ్రకవితా పితామహుని కోనవర్ణనము కూడ తోచును. "కులిశధారాహతి పొలుపున పైనుండి యడుగు మోవగ జేగురైన తటుల" తో గోచరించు నాలోయ, అందు దట్టముగఁ బెరిగిన చెట్లు, దానిపైఁ ఓట్లు—మనమాలోయకడ నున్నట్లే యనిపించును. ఉన్నది యున్నట్లు చిత్రించుటన్న నిదియే: ఇట్టి స్వభావోక్తి రచనలకు మన ప్రబంధములనుండి యెన్నియేని యుదాహరణముల నీయవచ్చును. మఱియొకటి:

"తయపూజాంబుజములా ఘటిం దడఁబడన్ జన్నోయి లేగొనుపై
దయఁదిప్పన్ బనుపాది పాఁగదవుఁ బాదంబొప్పఁ జెంగ్ల్వాడి
గ్గియనీ రచ్యుతు మజ్జనార్థము గటిం గీలించి దివ్య ప్రబం
ధ యుగాస్యల్ ద్రవిడాంగనల్ నడతు రుద్యానంపు లోత్రోవలన్"

(ఆముక్తమాల్యద)

ఇచ్చట విల్లిబుత్తూరిలో ద్రవిడాంగనలు నడచుచున్న దృశ్యము కనుల గట్టినట్లుండును ఈ పద్యమును బరికింపుఁడు. భాగవతమున బలిచక్రవర్తి కథలో వామనుడు పెరుగుటను కవి వర్ణించుచున్నాడు:

"ఇంతింతై వటుఁ డంతయై మఱియుఁ దా నింతై నభో వీధిపై
నంతై తోయద మండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రునికంతయై ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై."

ఇది కూడ యథార్థ వర్ణనమే. కాని యింతకుఁబూర్వ మాదాహరించిన పద్యములకును దీనికిని స్వల్ప భేదమున్నది. అవి మనకు స్థిరచిత్రములుగ భాసించును. కాని యిచ్చట నీ వర్ణనము చైతన్యముతోఁ గూడుకొని చలన చిత్రముగా గోచరించును. అట్లే అనంతామాత్యుఁడు భోజరాజీయమున ప్రకటించిన యీ చిత్రమును గాంచుఁడు:

"తరుణీరత్నము పూవుఁ దీఁగె నొకచేతన్ వంచి పాదాగ్రమున్
ధరణిన్ మోపి యొకింతనిక్కి తనుమధ్యం బొప్పఁ గక్షద్వయ
స్ఫురణం బారఁ గుచంబు లుబ్బి నయనంబు ల్విచ్చి లీలన్ మఖాం
బురుహం బెత్తి యొకర్తు గోసె నెలమిన్ బుష్పంబు లర్తోటలోన్."

అచ్చముగ మన కనుల యెదుటనే పువ్వులు కోయుటలో నామె చూపిన సోయగమంతయుఁ గ్రమముగ వర్ణితమయినది కదా! దీనిని బట్టి యథార్థ చిత్రణమందే కవి కొన్నియెడల స్థిర చిత్రములను, మఱికొన్ని యెడల చలన చిత్రములను ప్రకటించుచుండునని తెలియనగును. ఇందు మొదటిదానికన్న రెండవ తీరు రచన కష్టసాధ్యము. అయినను మనకవు లట్టివాని ననేకము సృష్టించినారు. ఇవియెల్లఁ "జూచినది చూచినట్లు వ్రాయుట. అనఁగా స్వభావోక్తి, 'యథార్థరచన' యన్నమాట."

మఱి యీ సందర్భమున జగత్తున మన కనులఁ బొడగట్టునదంతయు యథార్థమేనా? అను ప్రశ్న పొడమును. సమాధానమగును. కాని చాలవఱ కిది ప్రాతిభాసికముగానే తోచుచున్న దనవలసియుండును. ఏలన మన కింకను పారమార్థిక సత్యము (Absolute reality) పూర్ణముగ నెఱుక కందలేదు. ఇది జగత్తునందలి జీవితమందలి విషయము. కావ్యము జీవితమునకుఁ ప్రతిబింబము. కావున తద్గతకల్పన యందును జీవితమునందు వలెనే ప్రాతిభాసిక సత్యమే గోచరించుచుండును.

యథార్థముగ జరుగున దొకటియైన సాధారణముగ మనము మఱియొక్క తీరున దానిని చెప్పుకొనుచుందుము. శాకుంతల నాటకమున దుష్యంతుఁడు రథమున ముందునకు బోవుచుండఁగా నాతనికి ప్రకృతి వెనుకకుఁ బోవుచున్నట్లుండెనట! సామాన్యముగా లోకము చెప్పుకొనెడి తీ రిట్లే యుండును. భగవదజ్జుక మను ప్రహసనమున నిట్లే యొక శిష్యుఁడు "స్వామీ! ఆమె ప్రాణాలు వదలుతున్నారండీ!" అనును. దానికి సమాధానముగా గురువు. "మూర్ఖుఁడా! ప్రాణికి ప్రాణములన్న ప్రియముగదోయి. కావున ప్రాణములే ఆమెను విడచుచున్న వనుము" అని శిష్యు డనిన వాక్యములోని ప్రాతిభాసికతను దొలగించి పారమార్థికతను గల్పించినాడు.

ఈ కారణముననే మనము ప్రకృతిలో దర్శించునదియు, వర్ణించునదియు సామాన్యముగ ప్రాతిభాసికము (Relative) గానే యుండునని చెప్పఁదగును. ఇదియే కొన్నివేళల మనకు పరమార్థమునకన్న చమత్కార జనకముగను, మధురముగను నున్నట్లు తోచును. కనుకనే దీనిని "మధురోక్తి" యనుట! అనఁగా నున్నదానికి భిన్నముగఁ జెప్పుటన్నమాట. భాగవతమున వామనుఁడు పెరుగుచుండగా నెట్లుండెనో కవి వర్ణింపఁ దలఁచినాడు.

"రవిబింబం బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై శిరోరత్నమై
శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణకేయూరమై
ఛవిమత్కంకణమై కటిస్థలి నుదంచద్ఘంటయై నూపుర
ప్రవణంబై పదపీఠమై వటుఁడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్."

ఇందు జరిగినది వామనుని పెరుగుట! కాని వర్ణితమైనది సూర్యబింబము తరుగుట! ప్రత్యక్షముగ వామనస్వామిని దర్శించుటకుఁగాని, వర్ణించుటకుగాని శక్యముకాదన్న విషయమును కవి చమత్కారముగ నిచట ప్రాతిభాసికరూపము (Relative form) ను వర్ణించి నిరూపించినారు. ఇది వ్యక్తమైన వక్రోక్తి. పారమార్థిక సత్యమును చెప్పబోవునపుడు ప్రాతిభాసిక సత్యమే పలికినట్లు కొన్నివేళల కవీశ్వరునకుఁ దెలియకుండఁగనే ప్రాతిభాసిక

సత్యమును వెల్లడించునపుడు పారమార్థిక సత్యమే వెల్లడి యగుచుండును. రాక్షసమున రుక్మిణిని గొంపోవుచున్న కృష్ణుని జూచి రుక్మి యనును—"మా సరివాఁడవా మాపాప గొనిపోవ నేపాటిగలవాఁడ, వేదివంశ, మెందు జన్మించితి, వెక్కడఁ బెరిఁగితి, వెయ్యది నడవడి, యెవ్వఁడెఱుఁగు?" ఇట్లు రుక్మి తెగడుచున్నను పోతన శ్రీకృష్ణుని యౌన్నత్యమును పరోక్షముగఁ బొగడుచున్నట్లే యున్నది.

ఇట్లే నన్నిచోడుని కుమారసంభవమున నల్లుడైన శివుఁడు తనను గౌరవింపలేదని దక్షుఁ డలిగి యింటికివచ్చి భార్యతో జెప్పుకొనును. దానికి శతరూపాదేవి భర్తతో నిట్లనును:

"తల్లిదండ్రులఁ బూజించి తగ వెఱింగి
మన్న పొడవైననే యుత్తమాము లనియుఁ
బ్రియమెఱుంగు నాడిచ్చిన బిడ్డ మనకు
బాసెననియుండుఁ డింత నా పలుక నేల."

ఇందు లాలింపు మాటున మందలింపున్నది. వక్రముగఁ జెప్పుటన్న నిదియే. కాని యిది యవ్యక్తమయిన వక్రోక్తి. ఇట్టి వక్రోక్తి వ్యక్తముగ నున్నను, అవ్యక్తముగ నున్నను మధురముగనే యుండును. కావున కవికి వక్రోక్తి యెల్ల మధురోక్తియే. అందుకే యాతఁ డున్నదానిని వక్రముగను, మధురముగను భావించి యానందించుచుండును. ఈతీరు రచననే యాలంకారికులు "అలంకారిక రచన" (Embellished style) అందురు. ఇందన్ని యలంకారములను గూర్పవచ్చును. ఉత్ప్రేక్షింపవచ్చును. అతిశయించి చెప్పవచ్చును. ఉల్లేఖింపవచ్చును. ఎట్లైనను సరే:

"తలఁబక్షచ్ఛట గ్రుచ్చి బాతువులు కేదారంబుఁ గుల్యాంతర
స్థలి నిద్రింపఁగఁ జూచి యారెకు లుషఃప్రాప్తప్రయాతద్విజా
వలి పింఛీకృతశాటికా ల్పవిఁ దదావాసంబుఁ జేర్పంగ రే
వుల దిగ్గన్వెసబాయ వానిఁగని నవ్వున్శాలిగోప్యోఘముల్. (ఆముక్త)

ఇందు బాతులను కవి శాటికలుగా భ్రమింపుమన్నాడు. అట్లే "హరిభక్తి వర్జితుల రిక్తవ్యర్థ సంసారము"లనుగూర్చి చెప్పుటకు పోతన "అంధేందూదయముల్ మహాబధిర శంఖారావముల్ మూక సద్గ్రంథాధ్యాపనముల్ నపుంసక వధూ కాంక్షల్ గృతఘ్నావలీ బంధుత్వంబులు భస్మహవ్యములు లుబ్ధద్రవ్యముల్ క్రోడసద్గంధంబుల్"—అని యెన్ని తెఱఁగులనో పోల్చి చెప్పినాడు. ఇదియంతయు మధురోక్తియే.

ఈ విధముగఁ జూచినది చూచినట్లు వర్ణించుట సహజోక్తి; చూచినది తిరిగి చూడ నవసరములేనంత చక్కగా వర్ణించుట మధురోక్తి. ఇదియెల్లఁ బ్రకృతి భావనను గూర్చిన విషయము.

ఇక—రెండవది "ఆత్మభావన." ఇందు కేవల మాత్మాశ్రయమైన భావనయే కావ నగును. భారతీయ దృక్పథము ననుసరించి వ్యక్తికి హృదయము (Heart), మేధ (Intellect) రెండును గలవనవచ్చును. కావున కవి కొన్ని వేళల హృదయములో ద్రవించి

యార్ద్రమైపోవుచుండును. మఱికొన్నివేళల వివేచనతో విమర్శించి చూచుకొనుచుండును. అది యాహా! యనుకొనెడి తన్మయత్వము. ఇది యోహో! యనుకొనెడి యాలోచనా భావము. దీనినిబట్టి యాత్మాశ్రయమైన భావనకూడ కొన్ని యెడల హృదయగతకల్పన (Sentimental style) గాను, మఱికొన్ని యెడల మేధాగత కల్పన (Intellectual style) గాను రూపొందుచుండునని తెలియవచ్చును. రుక్మిణి శ్రీకృష్ణుని రాకకై నిరీక్షించు సమయమున పోతనగారి పద్యమిది. గమనింపుఁడు :

"చెప్పదు తల్లికిం దలఁపుఁ జిక్కు దిశల్ దరహాసచంద్రికం
గప్పదు వక్త్రతామరస గంధ సమాగత భృంగసంఘమున్
ద్రొప్పదు నిద్రఁగైకొన దురోజ పరస్పర సక్తహారముల్
విప్పదు కృష్ణమార్గగత వీక్షణ పంక్తులు ద్రిప్పదెప్పుడున్."

ఇది కేవలము హృదయమునకు సంబంధించిన కల్పన. ఇట్లే పారిజాతాపహరణమున రచన చాల వఱకు హృదయ సంబంధి రచనగానే సాగిపోవును. ఈకల్పనయం దభివ్యక్తమగునది కవి సృష్టించిన పాత్రల హృదయము కావచ్చును. లేదేని పరోక్షముగ కవి హృదయమే కావచ్చును. ఇట్టియెడ నీకల్పనను "పరకీయ హృదయగత కల్పన" యనవచ్చును. ఈ కల్పనాంశ మధికముగ నున్నప్పుడే కావ్యమున మానసిక చిత్రీకరణ (Psychological treatment) మున్నదందురు. ఇట్టి మానసిక చిత్రీకరణము తిక్కన తిమ్మనాదులలో విశేషముగ కాననగును. కాని కొన్ని యెడల కవి తానే స్వయముగ తన మనోభావములను చిత్రించును. ఇట్లు రచనయందు ప్రత్యక్షముగ కవి హృదయమే వ్యక్తమయ్యేనేని దానిని "స్వకీయ హృదయగత కల్పన" యనవచ్చును. ఇట్టివే మన ప్రాచీన శతకములు, ఉదాహరణములు మున్నగునవి ఇఁక నేటి యాధునిక గేయములు చాలవఱకీ తరగతికిఁ జెందినవే :

కాని కవీశ్వరుని రచన సామాన్యముగ హృదయ విస్తరణముతో మాత్రమే యాగదు. వాని మేధస్సును గూడ పంచుకొని మేధాగతకల్పనగా కూడ వెలువడుచుండును. అట్టియెడ నా కల్పన నన్వయించుకొని యర్థము చేసికొనుటకు మన మాలోచింపవలసి యుండును. ఆముక్తమాల్యదలో కృష్ణరాయలు మాలదాసరి దర్శించిన వటవృక్షమును వర్ణించినాడు.

"కాంచెన్ వైష్ణవుఁ డర్ధయోజన జటాఘాటోత్థశాఖోపశా
ఖాంచత్స్థాణు చరన్మరుద్రయదవీయఃప్రేషితోద్యచ్ఛదో
దంచత్కీటకృతవ్రణచ్ఛలవలిప్యాపాదితాధ్వన్యవి
స్ఫంచారాత్త మహాఫలోపమ ఫలస్ఫాయద్వటక్ష్మాజమున్."

ఇందన్వయము చాల క్లిష్టము. ఇట్టి కల్పనలను 'క్లిష్టకల్పన' లనవచ్చును. ఇట్లుకాక మరి కొన్ని యెడల నీ మేధాగతకల్పన కొంత సౌమ్యముగ నుండవచ్చును. విక్రమోర్వశీయమున నాయకుఁడు నాయికకై వెదకుచు చెట్లులను, పుట్టలను పృచ్ఛించుచుండును. ఒక పర్వతమును [illegible] :

"పర్వతక్షితిభృతాంనాథ ! దృష్టా సర్వాంగ సుందరీ
రామారమ్యే వనోద్దేశే మయా విరహితా త్వయా"


(ఓ పర్వతరాజా ! సర్వాంగసుందరియు, నందగత్తెయు నగు యువతి యొకతె యీ వన ప్రాంతమందు నా చేత విడువబడినది—నీ చేత చూడబడినదా ? ఈ శ్లోకమునకే శ్లేషమూల మున మఱియొక యన్వయమును గల్పింపవచ్చును. అది యిది: ఓ మహారాజా ! సర్వాంగ సుందరియు, నందగత్తెయు నగు యువతి యొకతె యీ వనప్రాంతమందు నీ చేత విడువబడి నది—నా చేత చూడబడినది. ఇది యిందలి భావము.)

ఈ ప్రశ్నకు పర్వతము ప్రతిధ్వనించినది. ఆ ప్రతిధ్వని యందే నాయకునకు సమా ధానము లభించినది. ఇచట కవి యన్వయ విషయమున 'సౌమ్యకల్పన' గావించి సందర్భ మును చనిగా పోసగించినాడు. ఇట్టియెడ శ్లేష యాధారము కావచ్చును. కావున మన ద్వ్యర్థి, త్ర్యర్థి రచన లన్నియు నీ తరగతికి జెందినవే యని చెప్పవచ్చును. ఇది మనల 'సోహో' యనంజేసి సంతోషమిచ్చును. కాని హృదయగతకల్పనవలె 'నాహ ! యనిపించి' యానంద మీయజాలదు. ఇది యెల్ల నాత్మభావనకు సంబంధించిన విషయము.

ఇట్లు కవీశ్వరుని కల్పన బహుముఖమైనది. బహు చిత్రమైనది. అతని కల్పనలో చేతనము లచేతనములుగను, అచేతనములు చేతనములుగను మారిపోవుచుండును. భౌతిక మైన యీ ప్రపంచము నాతఁడల్లే తన దివ్య కవితాశక్తి చేత స్వర్గతుల్యము గావించుచుండును. విచిత్రములైన కల్పనాజ్యోతులను వెలిగించి భావనా ప్రపంచమున వింతవింత కాంతులను ప్రసరింప జేయుచుండును. కావుననే కవి మహర్షి ! కవి స్రష్ట !

The lover, all as frantic,
Sees Helen's beauty in a brow of Egypt :
Doth glance from heaven to earth, from earth to heaven;
And as imagination bodies forth
The forms of things unknown, the poets' pen
Turns them to shapes and gives to airy nothing
A local habitation and a name.

(A Midsummer Night's Dream)



స్నాతకోపన్యాసము

(21 వ స్నాతకోత్సవము - దక్షిణ భారత హిందీ ప్రచారసభ)

— రాష్ట్రపతి డా. శ్రీ రాజేంద్రప్రసాద్

స్నాతకులారా, సోదరులారా,

మీ మధ్యకు ఇంకొకసారి రాగలిగినందులకు చాలా సంతోషిస్తున్నాను. దక్షిణ భారత హిందీప్రచారసభతో అది ప్రారంభమైన నాటినుండి నాకు సంబంధమున్నది. ఈ సంస్థగురించి, పుష్పించి ఫలవంతమవుతూవుంటే చూచి ఆనందించి ఈ సభ ఇంకను వృద్ధికి రావలెనని మనసారా కాంక్షిస్తున్నాను. నా కాంక్ష న మనోభిలాష ఫలిస్తూ వున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉన్నది. దక్షిణభారత హిందీ ప్రచారసభ సమర్థతతో హిందీప్రచార కార్యానికి తోడ్పడుచున్నది. సభ సంచాలకులకు నా హృదయపూర్వకమైన అభినందనలను తెలియజేస్తున్నాను నాచేతనైనసహాయం హృదయపూర్వకంగా చేయగలనని మనవిచేస్తున్నాను.

మహాత్మాగాంధీజీ దూరదృష్టికలవారు. ఒక్క మెతుకును పట్టిచూసి అన్న మంతా ఉడికినదో లేదో తెలుసుకొనునట్లు గాంధీజీ దేశంలో జరిగిన ఏ ఒక ఘట ననోచూచి దేశపరిస్థితిని ఆకళింపుచేసుకొనేవారు. 1922 లో దేశమంతట సత్యాగ్రహంచేయవలెనని నిర్ణయంజరిగింది. అందుకు బార్డోలీ కార్యక్షేత్రంగా అంగీక రించబడింది. సత్యాగ్రహంచేసే తారీఖుగూడా నిశ్చయించబడింది. వైస్రాయి గాంధీగారు ఉత్తరంగూడా వ్రాసివేశారు. అట్టి స్థితిలో ఉత్తరప్రదేశ్‌లో ఒక గ్రామంలో ఒక హింసాపూరితమైన దుర్ఘటన జరగటంతోనే గాంధీజీ దేశం అహిం సను అర్థంచేసుకొనలేదని గుర్తించి సత్యాగ్రహాందోళనను మానివేశారు. ఇదే విధంగా చిన్నచిన్న విషయాలను పురస్కరించుకొని పెద్దపెద్ద నిర్ణయాలుచేసిన ఉదాహరణలు గాంధీజీ జీవితంలో విరివిగా కనపడగలవు. దక్షిణాఫ్రికాలో నివ సించే రోజుల్లో వివిధమతాలకు, వివిధభాషలకు చెందినవారితో గాంధీజీకి పరిచయ మేర్పడింది. అనాడే భారతదేశానికి ఒక రాష్ట్రభాష అవసరమనీ, ఆ భాష హిందీ అనీ ఆయన నిర్ణయించుకొన్నారు. భారతదేశానికి తిరిగివచ్చిన తరువాత ఆయన దేశమంతటా పర్యటనం చేశారు. దానితో ఆయన నిర్ణయానికి ఇంకా బలం ఏర్ప డింది. అందువలన చంపారన్‌లో ఉన్న రోజుల్లోనే గాంధీజీ దక్షిణదేశంలో హిందీ ప్రచారకార్యాన్ని ప్రారంభించారు. వారి కృషిఫలితంగానే దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఏర్పడ్డది.

రాజ్యాంగసభలో రాష్ట్రభాష ప్రశ్నపై కూలంకషంగా విచారణజరపబడి— అందరి అంగీకారంతో హిందీ రాజభాషగా అంగీకరింపబడ్డది. దానితోబాటు రాజ్యాంగచట్టంలో భారతదేశంలోని విభిన్నప్రాంతాలలో వివిధ భాషలున్నవనీ, వాటిలో సజీవసాహిత్యమున్నదనీ, ఆయాభాషలకు తమతమ శైలులు, శబ్దావళులు ఉన్నవనీ పొందుపరచబడి వున్నది. కనుక రాజ్యాంగచట్టంగానీ, లేక ఏవ్యక్తిగాని ఎన్నడూ ప్రాంతీయభాషలను తొలగించి ఆస్థానాన్ని హిందీ తాను ఆక్రమించగలదని ఊహించిగూడా వుండలేదు. రాజ్యాంగచట్టంలో అంగీకరించబడిన ప్రాంతీయభాషలు తమతమ ప్రాంతాలలో ప్రాముఖ్యతను వహించగలవు. ఆయాప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాల, శాసనసభల, న్యాయస్థానాల, విద్యాలయాల వ్యవహారాలన్నీ ప్రాంతీయ భాషలలోనే జరుగగలవు. ఈ సిద్ధాంతాన్నే అనుసరించి కొన్ని ప్రాంతాలు అప్పుడే తమతమ ప్రాంతీయభాషలను రాజ్యభాషలుగా అంగీకరించినవి. తమిళ నాడులో తమిళాన్ని రాజ్యభాషగాచేసే ప్రయత్నాలు జరుగుచున్నవని తెలుసుకొని నేను ఆనందపడుతున్నాను. ఏ విధంగా ఇతరప్రాంతాలలో అక్కడి ప్రాంతీయ భాషలు నెమ్మదినెమ్మదిగా ఇంగ్లీషుస్థానాన్ని ఆక్రమిస్తున్నవో తమిళంగూడా అదే విధంగా ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించగలదని విశ్వసిస్తున్నాను.

నిజమడిగితే హిందీ ప్రాంతీయ ప్రభుత్వకార్యాలయాలలోగానీ, విద్యా క్షేత్రంలోగానీ, లేక ఏ యితరరంగాలలోగానీ, ప్రాంతీయభాషలతో పోటీచేయదు. ప్రస్తుతం ప్రాంతీయభాషలు ఇంగ్లీషుతో పోటీచేస్తున్నవి. ఇంగ్లీషును తొలగించి ఆస్థానాన్ని ప్రాంతీయభాషలు స్వీకరించవలసియున్నది. ఏనాడో ఒకనాడు అది జరగక తప్పదు. భారతప్రభుత్వ కార్యాలయాలలోనూ, సార్వదేశిక వ్యవహారాలలోనూ మాత్రమే హిందీ ఉపయోగించబడగలదు. రాజ్యాంగచట్టం ఇదే విషయాన్ని స్పష్ట పరుస్తున్నది. తొందరపాటులేక భారతప్రభుత్వ వ్యవహారాలలోగూడా హిందీని నెమ్మదినెమ్మదిగా ప్రవేశపెట్టవలెనని రాజ్యాంగచట్టం నిర్ణయించింది. అందుకు 15 సంవత్సరాలు సమయం లభించింది. అందులో యింకా 9 సంవత్సరాలు మాత్రమే మిగిలివున్నవి. ఇదివరలో ఈ విషయాన్ని నేను చెప్పి ఉన్నాను. తిరిగి అదే విషయాన్ని పునరుద్ఘాటన చేస్తున్నాను. హిందీ ప్రాంతీయభాషలను తొలగించు టకుగానీ, వాటిని బలహీనపరచుటకుగానీ ఉపయోగపడే ఏ పనినీ చేయదు. అన్ని ప్రాంతీయభాషల వికాసానికి పాటుపడవలెననీ, ఆయా భాషలలోని లోటుపాట్లను పరిశీలించి మనుష్యుని భావనల నన్నింటిని వ్యక్తీకరించుటకు తగిన సాధనాలుగా ఆయా భాషలు పెంపొందునట్లు ప్రయత్నించవలెననీ, అన్ని భాషలకు తగిన

ప్రోత్సాహం లభించవలెననీ, ఏభాషకూ అన్యాయం జరగకూడదనీ రాజ్యాంగ చట్టం ఆదేశిస్తున్నది. హిందీ ప్రచారం ఎవ్వరి మనస్సునూ నొప్పించకుండా జరగవలసి యున్నది. రాజ్యాంగచట్టం 5 సంవత్సరాల తరువాత ఒక కమీషన్ నియమింపబడవలెనని నిర్ణయించింది ఆకమీషన్ ఒక నివేదికను తయారుచేయాలి. అటువంటి కమీషన్ క్రిందటి సంవత్సరం నియమింప బడింది. ఆ కమీషన్ తన నివేదికను తయారుచేసింది. ఇక భారత ప్రభుత్వం ఆ నివేదిక ననుసరించి పనిచేయ వలసి యున్నది. సంవిధానంలో చెప్పబడిన రీతిగా ప్రభుత్వం ఆనివేదిక మీద తన అభిప్రాయాన్ని వెల్లడించిన వెంటనే హిందీవ్యాప్తి దేశంలో ఎక్కువగా జరుగ గలదు. ప్రజల మనస్సులలోని సందేహాలు దూరం కాగలవు. ప్రాంతీయ భాషల ఉన్నతికి పాటుబడుట రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం గూడా గనుక సంవిధానంలో పొందుపరుప బడిన భాషలన్నీ తప్పక అభివృద్ధిని సాధించగలవు—

హిందీ ఎదుర్కొన వలసిన భాష ఇంగ్లీషుగాని ప్రాంతీయ భాషలుగావు. ఇంగ్లీషు ఒక్క హిందీనేగాక మిగిలిన ప్రాంతీయభాషలనుసైతం ఎదుర్కొంటున్నది.

ఇంగ్లీషును బహిష్కరించటం గూడా మన ఉద్దేశ్యంకాదు. ఇంగ్లీషు చాల సమృద్ధమూ, ఉన్నతి శీలమునైన భాష. ఇంగ్లీషు సాహిత్యము ఉత్తమోత్తమమైనది. దాదాపు విశ్వావికంతకూ అది అంతర్జాతీయ భాష అని గూడ చెప్పవచ్చును. కనుక ఇంగ్లీషును మనం వదలిపేయడానికి వీలులేదు. మనం దానిని నేర్చుకొని విశ్వవ్యాప్తమునైన ఈ యుగగతులతో పరిచయం సంపాదించుకోవాలి. ప్రపంచంలో చాలామంది తమతమ భాషలతోబాటు ఇతర భాషలను నేర్చుకుంటూ ఉన్నారు. మన దేశంలో అంతర్ప్రాంతీయ వ్యవహారాలకు ప్రాంతీయ భాషలతో బాటు హిందీ నేర్చుకొనడం అవసరం. కనుక మనదేశంలోని పాఠశాలలలో ప్రాంతీయ భాషలతోబాటు హిందీకి గూడా స్థానం కల్పింపబడాలి. అహిందీ ప్రాంతాలలో హిందీవలె హిందీ ప్రాంతాలలో ఇంకొక భారతీయభాష ముఖ్యంగా దక్షిణదేశపు భాష ఒకటి నిర్బంధంగా నేర్పింపబడాలి. దానివలన దేశమందంతటా భావ వినిమయానికి అవకాశాలేర్పడి దేశైక్యత దృఢతరం కాగలుగుతుంది. దానితో బాటు ఇంగ్లీషును ఎంతమంది నేర్చుకొన గలిగితే అంతమంది నేర్చుకొనే వసతి కల్పింపబడాలి. అందుకు అవసరమైన సాధనాలు సమకూర్చబడాలి. ఇంగ్లీషును నేర్చుకొవడం ఒక విషయం. ఇంగ్లీషును బోధనా భాషగా అంగీకరించటం ఇంకొక విషయం. తమపనికి ఉపయోగించేటంతగా ఇంగ్లీషును మనవారు నేర్చుకొంటే చాలును. గంభీరమైన అధ్యయనంచేసి ఎక్కువ జ్ఞాన సంపాదన చేయదలచు

కొన్నవారు ఆ విధంగా చేయవచ్చును. ఇంగ్లీషుకు విశ్వవిద్యాలయాలలో స్థానం కల్పింపబడాలి. నాకు తెలిసినంత వరకు తేలికగా ఈ మూడు భాషలను మనం విద్యార్థులకు నేర్పించవచ్చును. విదేశీభాషను బోధనా భాషగా స్వీకరించడం వలన విద్యార్థులమీద పడిన భారాన్ని ప్రాంతీయభాషా మాధ్యమం ద్వారా తేలిక చేయ వచ్చును. మీసంస్థ దక్షిణ భారత హిందీప్రచారసభ సంపాదించిన అనుభవంతో యాపత్తు దేశము ప్రయోజనం పొందగలదని విశ్వసిస్తున్నాను. అహిందీ ప్రాంతా లలో మీరు చేసిన హిందీ ప్రచార కార్యాన్ని చూస్తుంటే రాజ్యాంగ చట్టంలో ఉల్లే ఖించబడిన అవధిలోపల హిందీకి రాజభాషస్థానం లభించగలదని నాకు సంపూర్ణ విశ్వాసం కలుగుతున్నది.

భారత ప్రభుత్వం ఒక నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి పనిచేస్తున్నది. ఆ కార్యక్రమంద్వారా హిందీలోగల లోటుపాట్లన్నీ సవరింపబడి సంవిధానంలో ఆశించబడిన సార్వదేశిక వ్యవహారాలను నడిపించుటకు హిందీ సమర్థవంతం కాగలదు. అహిందీ ప్రాంతీయులు హిందీ తెలియనంత మాత్రంచేత యిబ్బంది పడకుండా వారు నెమ్మదిగా హిందీ నేర్చుకొనే అవకాశాలు గూడా కల్పింపబడు తున్నవి.

అన్ని భాషల పారిభాషిక శబ్దావళి ఒకటిగా ఉండడం మంచిదని నా అభి ప్రాయము. అది స్వాభావికం గూడా. ఎందువల్లనంటే భారతీయ భాషలన్నీ సంస్కృతంనుండి శబ్దావళిని గ్రహిస్తున్నవి. అహిందీ ప్రాంతీయులు హిందీని తమ భాషనుగా గుర్తించి హిందీ వికాసానికి తోడుపడవలెనని కోరుతున్నాను. హిందీ వికాసంలో తమ చేయిగూడా ఉండేటట్లు వారు ప్రయత్నించాలి. భాషా క్షేత్రంలో ఆదాన ప్రదానాలు జరగటం స్వాభావికమే. ఈనాడున్నంతగా రాకపోక సాధనాలు లేని రోజుల్లో గూడా ఉత్తర దక్షిణ దేశాలలో తీర్థయాత్రల పేరుతో పరస్పర సంబంధం ఉండేది. రాకపోకల సాధనాలు విరివిగా ఏర్పడిన ఈరోజుల్లో ఆపని ఎక్కువ ఉత్సాహవంతంగా జరగాలి. తమిళము, తెలుగు మాట్లాడేవారు గూడా హిందీలో కవిత్వం చెప్పగలిగే స్థితి ఏర్పడాలి. 200 వందల సంవత్సరాలకు పూర్వమే తెలుగువారు హిందీలో కవిత్వం చెప్పిన ఉదాహరణలు అనేకమున్నవి. ఒక బీహారు వాస్తవ్యుడు తమిళంలోనూ, ఒక తమిళ వాస్తవ్యుడు పంజాబీ భాష లోనూ కవిత్వం చెప్పగలిగిన రోజు రావలెనని నా కోరిక.

మీ అందరి కృషి సఫలమై అటువంటిరోజు తొందరలో వచ్చునట్లు చేయ వలసినదిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను.



కార్యదర్శి నివేదిక

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

(21 వ స్నాతకోత్సవ సందర్భంలో సమర్పింపబడినది)

—శ్రీ మోటూరి సత్యనారాయణ

మహాత్మాగాంధిగారి అధ్యక్షతను వారి ఆశీర్వాదబలంతో దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసులో 1918 లో ప్రారంభమైనది. గడచిన 38 సంవత్సరాలనుండి దక్షిణ భారత హిందీ ప్రచారసభ విద్యారంగంలోనూ, సాంస్కృతికరంగంలోనూ ఉత్సాహంగా పనిచేస్తున్నది. దక్షిణదేశంలోని జనసామాన్యం యొక్క సహకారంతో తెలుగు, తమిళము, కన్నడము, మళయాళము మాట్లాడే రెండుకోట్ల జనుల పరిసరములలో సభ కార్యక్షేత్రం వ్యాపించి యున్నది. సభ యాజమాన్యమున దక్షిణదేశమందంతటా నాలుగువేల కేంద్రాలు స్థాపింపబడి ఐదువేలమంది అనుభవం కలిగిన కార్యకర్తలు పనిచేస్తున్నారు.

దేశంలో ఐక్యతానిర్మాణానికి ఒక సామాన్యభాష అవసరము. ఈ సందేశాన్ని దక్షిణ దేశంలో ఇరువై సంవత్సరాలుగా మూలమూలలకు సభ వ్యాపింపజేసింది. మహాత్మాగాంధి గారు ఆర్థికంగానూ, కార్యకర్తల దృష్టిలోనూ స్వయంపోషకంగా ఈ సంస్థ ఉండవలెనని ఆదేశించారు. ఉత్తర భారతదేశం కొరకు ఎదురుచూడగూడదని అన్నారు. గాంధీజీ ఆజీవ నాధ్యక్షులుగానుండి ఈ సంస్థను స్వయంపోషకం చేయగలిగారు. దక్షిణదేశస్థులు హిందీని పరాయి భాషగా భావింపగూడదు. అటువంటిస్థితి ఏర్పడుటకు ఈ కార్యభారాన్ని దక్షిణ దేశీయులే వహించవలెనని గాంధీజీ ఆశయం. గాంధీజీ ఆనాడు ప్రదర్శించిన దూరదృష్టి ప్రశంసనీయమైనది. అంత గట్టిగా ఆనాడు గాంధీజీ పట్టుదలవహించడంవలన ఈనాడు దక్షిణ దేశస్థులే నూటికి నూరువంతులుగా ఈ సంస్థను నడిపింపగలుగుతున్నారు.

స్వాతంత్ర్యం లభించి, 1950 లో హిందీ రాజభాషగా భారత ప్రభుత్వం వారిచే అంగీక రింపబడిన తరువాత ఈ సంస్థపని పదిరెట్లు పెరిగినది. గడచిన 34 సంవత్సరాలలో 50 లక్షల మంది సభద్వారా హిందీని నేర్చుకొన్నారని తెలియజేయుటకు సంతోషంగా ఉన్నది.

గడచిన ఐదు సంవత్సరములనుండి సభ కార్యకలాపములు విరివిగా పెరిగిపోయినవి. ఈ ఐదు సంవత్సరాలలో దక్షిణ దేశంలోని వివిధ ప్రదేశాలలో నడుపబడిన హిందీ తరగతు లలో ఇరవైఐదు లక్షల మంది విద్యార్థులు హిందీని నేర్చుకొన్నారు. 4,85,485 మంది విద్యా ర్థులు సభ పరీక్షలకు హాజరైనారు.

గడచిన ఐదు సంవత్సరాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరము.

1952	94,698
1953	89,066
1954	88,113

1955		98,625
1956		114,982
	మొత్తం	4,85,485

సభ కార్యక్రమాలలో పరీక్షలు నడపడం గూడా ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తాము నేర్చుకొన్న హిందీ ఎంతమాత్రమో అంచనా వేసుకొనుటకు అవకాశం లభించి వారిలో ఉత్సాహం రేకెత్తగలదు. సభ నడుపు పరీక్షలు మొత్తం ఎనిమిది. వాటిలో నాలుగు ప్రారంభిక పరీక్షలు, నాలుగు ఉన్నత పరీక్షలు. విశారద, ప్రవీణలు రెండును డిగ్రీ పరీక్షలు. ప్రశిక్షితులై ఉన్నత పాఠశాలలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేయగోరు వారికి "ప్రచారక్" డిగ్రీ ఒసంగబడుతున్నది. దక్షిణదేశంలో హిందీ పరీక్షలు జనసామాన్యం దృష్టిని బాగా ఆకర్షించినవి. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేంద్ర వ్యవస్థాపకులుగా ఉండి పరీక్షలను సక్రమంగా నడిపిస్తున్నారు. ఒక వెయ్యిమంది హిందీ పండితులు పరీక్ష పుస్తకాలను దిద్దుతున్నారు. పరీక్షపుస్తకాల సంఖ్య దాదాపు మూడులక్షలు. రెండువందల మంది మౌఖిక పరీక్షకులు ఆయా పరీక్షా కేంద్రాలకు వెళ్ళి విద్యార్థుల వాక్శక్తిని పరీక్షిస్తున్నారు. సహాయక పరీక్షలు చేసిన పనిని దాదాపు వందమంది ప్రధాన పరీక్షకులు సరిదిద్దుతున్నారు. పరీక్షా విభాగానికి పరీక్షార్థులను తయారుచేయడం మొదలుపెట్టి పరీక్షా ఫలితాలను ప్రకటించడం వరకు పదివేలమంది సహకారం లభిస్తున్నది. కేవలం ప్రజల సహకారం మీదనే ఆధారపడి పనిచేసే ప్రభుత్వేతరసంస్థ ఇంతపని చేస్తున్నదంటే అది సంతోషకరమైన విషయమని వేరుగా చెప్పనక్కర్లేదనుకొంటాను.

మద్రాసు, బొంబాయి, ఆంధ్ర, తిరువాంకూర్-కొచ్చిన్, హైదరాబాదు, కూర్గు ప్రభుత్వములకు, తదితర స్థానీయసంస్థలకు తన హృదయపూర్వకమైన అభినందనలు సమర్పిస్తున్నది.

హిందీ ప్రచారం కేవలం భాషకు సంబంధించిన ఉద్యమమే కాదు. స్వాతంత్ర్యప్రాప్తి తరువాత అఖిలభారతీయ మాధ్యమం మనకు అవసరం కావడం వలన హిందీ ప్రాముఖ్యత మరింత పెరిగినది. మన జాతీయతాభ్యున్నతి ఈ ఉద్యమం హిందూదేశంలోని రాష్ట్రాలన్నింటిలో వ్యాపించుటకు తగినంత సహాయపడినది. ఈనాడు ప్రాంతీయభాషల ప్రాముఖ్యతగూడా పెరిగినది. తమతమ ప్రాంతాలలో ఆ భాషలకు తగినస్థానం లభించడం ప్రారంభమైనది. హిందీ ప్రచారావసరాన్నిగూడా ప్రస్తుతం జనులు బాగా గుర్తిస్తున్నారు. ఇంగ్లీషు భాషా ప్రాముఖ్యత తగ్గిపోవడం, ఏవో కొన్ని నిశ్చిత క్షేత్రాలలో మాత్రమే అది ఉపయోగింపబడడం జరుగక తప్పదు. దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రాంతీయ భాషలు, హిందీ ఈ రెండింటికి గల పరస్పర సంబంధాన్ని, స్థానాన్ని దృష్టిలో పెట్టుకొని హిందీ పరీక్షార్థుల ప్రాంతీయ భాషా జ్ఞానం పెంపొందడానికి గూడా తగిన కృషిని చేస్తున్నది. దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారు నడుపుతున్న పరీక్షలలో తగినంత ప్రాంతీయ భాషాజ్ఞానం లేనిదే ఉత్తీర్ణులు కావడం సంభవం కాదు. ప్రాంతీయభాషలలో తగిన జ్ఞానం ఉంటే హిందీని నేర్చుకొనడం సులభమని గూడా విద్యార్థులు గుర్తిస్తున్నారు. సభ అనుసరించిన ఈ విధానం వలన ప్రాంతీయ భాషల

లోనూ, హిందీలోనూ సామాన్య శబ్దావళిని ఉపయోగించుటకు గూడా తగిన ప్రోత్సాహం లభిస్తున్నది. ఈ పని భారతీయ రాజ్యాంగ చట్టం 351 వ సూత్రప్రకారం జరుగుతున్నది. దక్షిణ దేశంలోని హిందీ కార్యకర్తలు, హిందీ భాషాభిమానులు 351 వ సూత్రం ప్రకారంగా అఖిల భారతీయ మాధ్యమరూపంలో ఏర్పడిన హిందీని భారతదేశం సంపూర్ణంగా అంగీకరించుటకు అవసరమైన అవకాశాన్ని కలుగజేసిరని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

కొంతమంది ఇంగ్లీషునే రాజభాషగా స్వీకరించవలెనని వాదించేవారు దక్షిణదేశంలో ఇంగ్లీషు వచ్చినవారు ఎక్కువ ఉన్నారనీ, శిక్షితులమధ్య ఇంగ్లీషు ఎక్కువ వ్యాప్తిలో ఉన్నదనీ చెప్పడం చూస్తున్నాము. దక్షిణదేశస్థులు ఇంగ్లీషును తమ భాషగా స్వీకరించినారని గూడా కొంతమంది భ్రమవశంవలన అంటున్నారు. దక్షిణదేశీయులు తమ మాతృభాషలలోకంటె గూడా ఇంగ్లీషులో దక్షులని కొంతమంది భ్రమ. కాని జనాభాలెక్కల సందర్భంలో తయారు చేయబడిన అంకెలను బట్టిచూస్తే ఇంకొక విషయం మనకు బోధపడగలదు.

రాష్ట్రం పేరు	జనసంఖ్య	శిక్షితులు	ఇంగ్లీషు చదివినవారు
మద్రాసు	3,57,34,849	78,00,000	4,00,175
ఆంధ్ర	2,05,07,809	31,07,958	1,65,266
మైసూరు, బొంబాయి, కర్ణాటకం	1,48,48,684	32,26,952	1,60,789
తిరుకొచ్చి, కూర్గ	95,09,370	43,69,796	1,74,915
హైదరాబాదు, (మరాఠ్వాడాతో కూడా)	1,86,55,108	17,08,308	99,033
మొత్తం	9,92,55,820	2,02,13,008	10,00,128


పైన చూపించబడిన అంకెలను బట్టిచూస్తే ఇంగ్లీషు చదివినవారికంటె ప్రాంతీయ భాషలను చదివినవారి సంఖ్య ఇరవైరెట్లు ఎక్కువ. పైనున్న అంకెలను బట్టిచూస్తే కొద్ది రోజుల్లోనే ప్రాంతీయభాషలు ఇంగ్లీషుస్థానాన్ని తగ్గించి ఆ స్థానాన్ని తాము ఆక్రమించగలవని తేలికగా మనం తెలుసుకొనగలము. ఇంగ్లీషు, ప్రాంతీయభాషల రెండింటిమధ్య ఏర్పడనున్న అంతరాన్ని హిందీయే పూర్తిచేయగలదు. ఇంగ్లీషుకంటె హిందీ ప్రాంతీయభాషలకు దగ్గరగా ఉంటుందనేది నిర్వివాదాంశం. హిందీయెడల జనసామాన్యంలో పెరుగుతున్న అభిమానమును బట్టిచూస్తే దక్షిణభారత హిందీ ప్రచారసభవంటి ప్రభుత్వేతర సంస్థల సహాయంతో 1965 నాటికి ఇంగ్లీషుకు బదులు హిందీ రాజభాషగా అంగీకరింపబడడం కష్టసాధ్యం కాదని బోధపడగలదు. ప్రాదేశిక భాషలలోనూ మరియు హిందీలోనూ తగినంత వికాసం కలుగుటకు ఇంగ్లీషువలన మనం సహాయం పొందవలసి ఉంటుది. ఇంగ్లీషు ముఖ్యభాషగా గాక సహాయకంగా ఉండగలదు.

పరీక్షల నడిపించుటయే గాక హిందీ ప్రచారసభ ప్రశిక్షణ విద్యాలయములను నడిపిస్తున్నది. హిందీని అభ్యసించేవారి ఉపయోగం కొరకు పాఠ్యపుస్తకములను ప్రచురిస్తున్నది. ఉపాధ్యాయులను, సంపాదకులను నియమిస్తున్నది. దక్షిణదేశంలో హిందీలో వ్యాసాలు వ్రాయ

గలిగిన వారిని తయారుచేయుటకు పత్రికలను నడుపుతున్నది. హిందీప్రచార సమ్మేళనములు, శిబిరములు మొదలగు వివిధ కార్యకలాపములు సభ పక్షమున నడిపింపబడుతున్నవి. సభ ఉన్నత పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి పట్ట ప్రదానము గావించుటకు ప్రతి సంవత్సరము మద్రాసులో పట్ట ప్రదానోత్సవము జరుపబడుతున్నది.

భారత ప్రభుత్వం రాజ్యాంగచట్టం ఆదేశాన్ని అనుసరించి తగు ఉద్యోగులకు హిందీని నేర్పించే ప్రయత్నం చేస్తున్నది. హిందీ అన్ని రాష్ట్రాలలో నిర్బంధ పఠనీయ విషయంగా లేదు. కాలేజీలలో గూడా అది నిర్బంధ విషయంగా నేర్పించబడుట లేదు. కాలేజీలలోనూ, హైస్కూళ్ళలోనూ హిందీ నిర్బంధ పఠనీయ విషయంగా ప్రవేశపెట్టబడనంత కాలము భారతప్రభుత్వము సభవంటి ప్రభుత్వేతర సంస్థలమీద ఆధారపడక తప్పదు. సభ పురాతనమైన, అనుభవం కలిగిన సంస్థ గనుక భారతప్రభుత్వానికి తను చేయగలిగిన సహాయాన్ని చేయగలదు. భారతప్రభుత్వం సభ కార్యకలాపములను ప్రోత్సహించుటయేగాక ఈ సభను ప్రభుత్వ పక్షమున అధికృత సంస్థగా అంగీకరిస్తే మాకు ఎక్కువగా పనిచేసే అవకాశం కలుగుతుంది. భారతీయ విధాన సభనుండి మాకు ఒక చార్టరు లభించవలెనని మా కోరిక. ఆ చార్టరుమ పొందుటకు తగిన అధికారం మాకు సంపూర్ణంగా కలదని విశ్వాసపూర్వకంగా మీకు తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు స్నాతకోపన్యాసం చేయుటకు దయ చేసినందులకు మేము ఎంతగానో సంతోషిస్తున్నాము. మహాత్మాగాంధిగారి తరువాత డాక్టరు రాజేంద్రప్రసాదుగారు దక్షిణదేశంలోని హిందీ కార్యకర్తలకు పరమ పూజ్యులుగా భావింప బడుతున్నారు. బహు కార్యవ్యగ్రులై కూడా తమకు అత్యంతప్రేమపాత్రమగు ఈ సంస్థను చూచి ఆశీర్వదించుటకు దయచేసిన రాష్ట్రపతికి సంస్థ పక్షమున హృదయపూర్వక ధన్యవాదములు.



పుస్తకపరిచయం:

హిందీసాహిత్యము

తొలిపాట

రచన:	ప్రచురణ:
శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారు (ఎం. ఏ తృతీయ)	శ్రీ వేంకటేశ్వర హిందీ సాహిత్య పరిషత్తు
వెల: 3-8-0	తులసీపురము, తిరుపతి (చిత్తూరు జిల్లా)

ప్రస్తుతం రాష్ట్రభాష ఆయిన హిందీచరిత్ర చాలా విస్తృతమయింది. ఆదినుండీ ఆంధ్రులు ఉత్తరాది భాషలను ప్రేమిస్తూ, హిందీని తమ దాసినిగా చేసుకుంటున్నారు. కాని ఈ స్థితి ఇంక విస్తృతం కావడానికి హిందీసాహిత్యం భాషనుగూర్చిన గ్రంథాలు తెలుగులో లేకపోతున్నవి. ఈ సందర్భములో శ్రీ అయాచితులవారు కూర్చిన నిర్దుష్ట, నిర్ణాయక గ్రంథాన్ని 'హిందీసాహిత్యము'ను ఆంధ్రులకు అందించినారు. ఇంతకుపూర్వం వీరు 'తెలుగు ఔర్ ఉస్‌కా సాహిత్య్' అనే ఒక హిందీపుస్తకాన్ని రచించి ఔత్తరాహులకు ఆంధ్ర సాహిత్యంలోని మాధుర్యాన్ని అందించారు. ఈ విధంగా అంతర్భారతీయ భాషల్లో ప్రథమ ద్వితీయాలయిన హిందీ ఆంధ్రాలకు సాహిత్యసేవ చేసే అయాచితుల అభినందనీయులు.

ఈ గ్రంథములో భాషాయుగాల్లో మొదటి రెండవయుగాలు (వీరగాథ, భక్తియుగాలు) మాత్రమే దీనిలో విపులీకరించబడ్డాయి. ఈ వివేచనాత్మకరచన వివిధమైన ఔత్తరాహిక ప్రామాణిక గ్రంథాల పరిశీలనానంతరం చేయబడింది. కాబట్టే దీనిలోనివిషయాలు నిర్దుష్టాలు. ఇందు అనేక విషయాలు కూలంకషంగా చర్చింపబడ్డాయి. తత్తత్కాల సాహిత్యాలకు పూర్వరంగాలు చాలా విపులంగా వివరించబడ్డాయి. నాథ సంప్రదాయ సందర్భములో తెలుగు సాహిత్యాన్నిగూడా సమీక్షించటం జరిగింది. దీనివల్ల పాఠకులకు ఆయా కాల సాహిత్యాలనుగూర్చి మాత్రమేగాక, ఆనాటి మతాలనుగూర్చిన విపుల రహస్య జ్ఞానంకూడా లభిస్తున్నది.

శ్రీ అయాచితుల రచనా విధానం సుష్ఠుగ్రాహ్యమయింది. తులనాత్మక పరిశీలన (సంస్కృతాంధ్ర హిందీలకు) 'ప్రధానలక్ష్యం' కాదని రచయిత 'వినతి'లో విదితం చేస్తూనే బహుస్థలాల్లో ఆ విధంగా పరిశీలించినారు. ఆ విధమైన పరిశీలనగూడా ముఖ్యంగానే స్వీకరిస్తే- గ్రంథ విస్తారం జరిగినా - ఇంకా బాగుండే దనిపిస్తుంది.

'అష్టఛాప్' కవులనుగూర్చి రచయిత విశదంగానే వ్రాశాడు. కాని అష్టఛాప్ ఎవరిచేత నిర్మింపబడింది? తరువాతివాళ్ళు ఈ ఎనమండుగురిని కలిపి 'అష్టఛాప్' (కవిత్రయం వలె) అన్నారా? అనేది విశదంకాలేదు. అష్టఛాప్ నిర్మాణం 1602 (1620 మతాంతరం- 17 వ శతాబ్ది) లో జరిగినట్లుగా చెప్పబడింది. అయితే 16 వ శతాబ్దివారు అష్టఛాప్‌లో ఉన్నారు. వితల

స్వామి 'విష్ణుదాస్ ఛీపా'ను అష్టఛాప్‌లోనుండి తొలగించి తత్స్థానాన్ని 'నందదాస్'కు ఇచ్చి నట్లు తెలుస్తున్నది. ఈ విషయాలను అయాచితుల మరో ముద్రణలో విశదం చేస్తారనుకుంటాను.

హిందీ పద్యాలకు, గీతాలకు రచయిత చేసిన వచన పద్య గేయానువాదాలు చాలా రసవంతంగా ఉన్నవి. నందదాస్‌కు ఈ అనువాదాన్ని చూడండి.

"అపనే సుతహిఁ జగావతిరానీ
'ఉఠో మేరేలాల్ మనోహర సుందర, కహి కహి మధురీబానీ
మాఖన్, మిశ్రి ఔర్ మిఠాయీ, దూధ్‌మలాయీ ఆనీ,
ఖగన్ మగన్ తుమ్ కరహు కలే ఊ మేరే సబ్ సుఖదానీ,'
జననీ వచన సునత్ ఉఠి బైఠే, కహత్ బాత్ తుతరానీ
'నందదాస్' ప్రభు నిరఖ జసోదా, మన్‌హిమన్ హరషానీ"

"మేల్కొలుపు యశోద మెలమెల్ల శ్రీకృష్ణు
'చిన్న నా తండ్రి లే- చిట్టి నా తండ్రి లే
కన్నతండ్రీ లేర : కలకండ తినుమురా !
పాలమీగడ తెచ్చి వేళ చాలాయెరా
చల్దిబువ్వను దిన- జాలమేలర తండ్రి
వరహాల మాబాబు ! తొరగాను లెమ్మురా !
ఉదటు నవ్వులజూచి ఉప్పొంగిపోదురా !'
తల్లిమాటల తేనె ఉల్లమ్ము నేయూచె
మెల్లగా గదలాడి ఒల్లగా దా లేచె
మరియు యశోద మై పులకరింపులు జూప
చిలుక బలుకుల దేనె చిలుకరించెను చాల"

శ్రీ అయాచితుల హిందీసాహిత్యపు మలిపాలుగూడా త్వరలో ఆంధ్రుల కందించి భాషా సరస్వతీదయాలోకనాల లోగొంటారని ఆశిస్తాను.

'సంపత్కుమార'

జలపాతం

రచన : శ్రీ పులిపాక జగన్నాథరావు (జ్యోత్స్నసమితి)

ప్రాప్తిస్థానం : శ్రీ పులిపాక జగన్నాథరావు, ఆంగ్లభాషాశాఖ, హిందూకళాశాల, గుంటూరు.

వెల : పావలా


చిన్నకథలు నవీన సాహిత్యానికి వరదానం లాంటివి అనేది విదితచరమే. వీటిని గద్య కావ్యాలనవచ్చు. అయితే వీటిలో కొన్ని పత్రికల్లో వచ్చే వార్తల్లా ఉండటంకూడా కద్దు.

ఇలాంటివి మనస్సుకు పనికల్పించటంకాని- మనస్సుపై ప్రభావం వేయటంకానీ చేయలేవు. అయితే పూర్వోక్తంగా చేసేవి సంఘర్షణాత్మకమైనవే. ప్రతివ్యక్తిలో ఉండే ద్వైదీభావానికి సంఘర్షణ కల్పిస్తూ చివరంటా లాక్కుపోయే రచనలు- కథలు- ఏ కొద్దిమందో మాత్రమే సృష్టించగలరు. అట్లాంటివారిలో 'జలపాతం' రచయిత ఒకరు.

జలపాతాన్ని చూస్తే సంఘర్షణాత్మక కథానిర్మాణంలో ఉన్న సిద్ధహస్తత ప్రస్ఫుటమవుతుంది. అయితే దీనిలోని కథలు కాదనేది నిర్వివాదం. కథలకు కావలసిన కొన్ని లక్షణాలు వీటిలో లేవు. ఒకవిధంగా 'కల్పిక' లన్నా అనవచ్చు. కాని అదికూడా అనలేము. జలపాతంలోని ఎనిమిది శీర్షికలు కలవి అన్నీ ఒక్కొక బృహత్కథకుకానీ, నవలకుకానీ తయారు చేసిపెట్టిన స్కెచెస్ లేక ప్లాట్స్ అని అనవచ్చు. అందులో ఎనిమిదవది 'మణిదీపాలు' అనే శీర్షికక్రింద మువ్వయి కథలకు కావలసిన సామాగ్రి ఉంది. 'మణిదీపాలు'లో రచయిత మానవత్వాన్ని Crystallise చేశారు. 'కన్నీరు కావాలి' అనేది ఒక విచిత్రమయిన మనస్తత్వానికి ఉదాహరణ. మొదటి ఏడింటిలోని మనస్తత్వాలు వివిధాలు. అయితే ఇవి ఇంత చిన్నవిగా ఉండటంవల్లనో ఏమో- ప్రతిదానిలో రచయిత కన్పిస్తారు. ఒకేగొంతు వినిపిస్తుంటుంది.

శ్రీ జగన్నాథరావుగారు వీటన్నిటియొక్క బృహద్రూపాలను రచిస్తారని ఆశిస్తాను. 'జలపాతం' కథాప్రణాళికల కోసం చిక్కుపడేవారికి మణిదీపం లాంటిది.

'సంపత్కుమార'



సమ్మేళన సంచికనుగురించి సమకాలిక పత్రికల అభిప్రాయములు.

'మంజువాణి'

నెల్లూరు

15 — [illegible] — [illegible]

ప్రథమాంధ్ర - హిందీ ప్రచార సమ్మేళన సంచిక

ఈ నాడు [illegible] హిందీ ప్రచార [illegible] సమగ్ర [illegible] సంచిక ఇది! ప్రముఖ [illegible] వ్యాసములతో [illegible] ముగ పాఠకుల [illegible] ఉపయోగకరముగ నున్నది. [illegible] అవశ్యకత లలో, ఉపయుక్త [illegible] ఈ కాలంలో గూడ ప్రముఖ [illegible] 'కారి' [illegible] నున్నది.

[illegible] ప్రయాణంలో [illegible] వినాలి! ఈ [illegible] కాలంలో హైదరాబాదు [illegible] కార్యకర్త లను ప్రశంసించవలసి యున్నది.

ఇందులోని ప్రతి సంచిక [illegible] గూర్చినవే యున్నవి.

ఈ సంచికలో డా. [illegible] గారి [illegible] (సంస్కృతము) నారాయణశెట్టి [illegible] వ్యాఖ్యలతో ఉన్నవి. ఇంకా [illegible] పరిచయములు చదువదగినవి. [illegible] పాత్ర [illegible] గూర్చి ఒక వ్యాస మున్నది.

నారాయణశెట్టి నిష్కల్మష [illegible] అభినందించాలి. కవిత్వ మంటే మాటలు అల్లడం కాదు — ఆత్మ[illegible]కి శక్తి అంటూ ఎవరో [illegible] సూత్రాలు!



[illegible]

[illegible], Printed and Published by V. Anjaneya Sharma, 327 Residency Road, Hyderabad-Dn. & Printed at Ajanta Printers, Mahakali St., Secunderabad.

